सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# పాఠశాల విద్యలో కార్యక్రమాలు / పథకాలు

**(Initiatives in School Education)**

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2020

# పాఠశాల విద్యలో కార్యక్రమాలు / పథకాలు

## (Initiatives in School Education)

## అవలోకనం / పరిచయం

మానవ వనరుల అభివృద్ధికి ప్రాతిపదిక విద్య. ఏ దేశమైనా ఆర్థికంగా సామాజికంగా సమగ్ర సమతౌల్య అభివృద్ధి సాధించాలంటే విద్యది ప్రముఖ పాత్ర అని మనందరం గుర్తించాలి. పిల్లలు/విద్యార్థులు నాణ్యమైన జీవితం గడపాలన్నా మంచి పౌరులుగా మారాలన్నా పిల్లలకు విద్యద్వారా సమగ్రాభివృద్ధి జరిగితే బలమైన పునాదులు నిర్మిత మవుతాయి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ రెండు విభాగాల ద్వారా పని చేస్తుంది.

- పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం (DOSEL) (Department Of School Education and Literacy)
- ఉన్నత విద్య విభాగం (Higher Education Wing)

పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం భారతదేశంలో పాఠశాల విద్య అభివృద్ధికి బాధ్యత వహిస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు (United States) మరియు చైనా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్దదైన మన ఉన్నత విద్యావ్యవస్థకు బాధ్యత వహిస్తుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ (M.H.R.D.) దాని అనుబంధ సంస్థలైన జాతీయ విద్యా పరిశోధన శిక్షణమండలి (NCERT) (National Council For జాతీయ విద్యాప్రణాళిక మరియు పరిపాలనా విశ్వవిద్యాలయం Educational Research And Training) (NIEUPEA), జాతీయ సార్వత్రిక పాఠశాలసంస్థ (National Institute Of Open Schooling) జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (National Council For Teacher Education) మొదలైన సంస్థలతో కలిసి పనిచేస్తుంది.

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధి విస్తృతమైనది. ప్రస్తుతం ఈ మాడ్యూల్ పాఠశాల నాయకులకు సంస్థాగత అధికారులకు, వ్యవస్థాగత కార్యనిర్వాహకులకు అవగాహన కల్పించడానికి తయారు చేయబడింది.

## మాడ్యూల్ / కరదీపిక అభ్యసన లక్ష్యాలు

ఈ మాడ్యూల్ చదివిన తర్వాత శిక్షణార్థులు / ఉపాధ్యాయులు

- పాఠశాల విద్య అక్షరాస్యత విభాగం ఇటీవల పాఠశాల విద్యకోసం రూపకల్పన చేసిన పనితీరు ప్రగతి సూచికలు (Performance Grading Index; PGI) యూడైస్+వంటి కార్యక్రమాలను గురించి అవగాహన పొందుతారు.
- పాఠశాల విద్య నాణ్యత / గుణాత్మకతను అభివృద్ధి చేయడానికి "సమగ్ర శిక్ష" లక్ష్యాలు, నిబంధనలు, నియమాలు అవగాహన చేసుకుంటారు.

- విద్యార్థులకు పిల్లలకు అనుభవాత్మక / అనుభవ పూర్వక (experiential) ఆనందకర (joyful) అభ్యసన ప్రక్రియలు కల్పిస్తారు.
- విద్యార్థులలో గ్రంథాలయాల పుస్తకాలను చదివే అలవాటును ప్రోత్సహించి స్వతంత్ర పాఠకులుగా, పఠితలుగా రూపుదిద్దుతారు.
- ఆటలు, క్రీడలు విద్యా ప్రణాళికలో భాగంగా సమగ్రంగా పాఠశాల కార్యక్రమాలలో సమీకృతం చేస్తారు.
- పాఠశాల / బడితోట (Kitchen garden) యువతక్లబ్బులు, (youth clubs) పర్యావరణ క్లబ్బులు (Environmental clubs) మొదలైన వాటికి సంబంధించిన కృత్యాలను పాఠశాల కార్యక్రమాలకు అనుసంధానిస్తారు / చేపడతారు.

## పరిచయం/ఉపోద్ఘాతం (Introduction)

1976 రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో పార్లమెంటు చట్టం ద్వారా చేర్చారు. దీనివల్ల ఆర్థిక, పరిపాలనా పరమైన బాధ్యతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పంచుకున్నాయి. అయితే విద్య యొక్క జాతీయ సమగ్ర స్వభావాన్ని బలోపేతం చేయడానికి అన్నిస్థాయిలలో బోధన / ఉపాధ్యాయ వృత్తిలో పాఠ్యాంశ మరియు ప్రమాణాలను దేశం విద్యావసరాలు, సార్వత్రిక ఎలిమెంటరీ విద్య (యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) సాధించడానికి మాధ్యమిక విద్యను ప్రోత్సహించడానికి, భారతప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలు (Centrally Sponsered Schemes)గా పిలువబడే అనేక కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను ప్రారంభించింది. కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్ర ప్రభుత్వం అందించే అత్యధిక శాతం నిధులతో రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేస్తున్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు సమకూరుస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తోంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో విద్యపై జాతీయ విధానాలు, సూత్రాలకు అనుగుణంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడానికి మానవ వనరుల సామర్థ్యాన్ని సంపూర్ణంగా ఉపయోగించుకోవడానికి ఒక సమగ్ర విధానాన్ని అనుసరిస్తాయి. ఈ విధానపు సాధారణ లక్షణాలు ఈ కింద పేర్కొన్నవి.

పాఠశాల విద్య నాణ్యతను పెంచి, మెరుగుపరచి గుణాత్మకంగా తీర్చిదిద్ది అందరికీ సమానమైన విద్యను అందుబాటులోకి తేవడం / తీసుకు రావడం.

ఇటీవల మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (MHRD) పాఠశాల విద్య నాణ్యతను మెరుగు పరచడానికి, పరిపాలనా పరమైన సమస్యలు పరిష్కరించడానికి, అభ్యసన ఫలితాలలో మెరుగుదల తీసుకు రావడానికి 'సమగ్రశిక్షా' పథకం రూపకల్పన చేసింది. ఈ పథకం కింద పనితీరు ప్రగతి సూచికలు (Performance Grading Index)

యూడైస్+ మరియు పాఠశాల ఆడిట్ (School Audit), షగుణోత్సవ్ (Shagunotsav) మరియు జాతీయ సాధన సర్వే (National Achivement Survey) వంటి వివిధ నూతన కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమాలన్నీ విజయవంతంగా అమలు కావాలంటే జాతీయ స్థాయినుండి అన్ని స్థాయిలలో రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల స్థాయిలో పనిచేసే సంస్థాగత అధికారులకు పాఠశాల ఉపాధ్యాయులందరికీ సమగ్ర అవగాహన కల్పించాలి.

## సమగ్ర శిక్షా - పాఠశాల విద్యాభివృద్ధికి సమగ్రపథకం

పాఠశాలలు ప్రభావవంతంగా పనిచేయాలనే విస్తృత లక్ష్యంతో పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయినుండి 12వ తరగతి వరకూ విస్తరించే విధంగా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MHRD) 2018-19వ సంవత్సరంలో 'సమగ్ర శిక్షా' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా పాఠశాల అభివృద్ధిలో సమాన అవకాశాలు అభ్యస ఫలితాలుగా ప్రతి ఫలిస్తాయి/ప్రతిబింబిస్తాయి.

ఈ కార్యక్రమాలన్నీ విజయ వంతంగా అమలుకావాలంటే పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకూ తలెత్తే సమస్యలను సమర్థవంతంగా ఎప్పటికప్పుడు పరిష్కరించే విద్యానాయకత్వం అవసరం. సమగ్రశిక్షా పథకం సర్వశిక్షా అభియాన్ (SSA) రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) మరియు ఉపాధ్యాయ విద్య (Teacher Education) అనే మూడు పూర్వపు పథకాల సమాహారం.

A flagship-programme aimed at. all - round development of school children

పిల్లల సంపూర్ణ వికాసం కోసం ...




సమగ్రశిక్షా పథకం

ఈ పథకం పూర్వ ప్రాథమిక పాఠశాల దశనుండి, ప్రాథమిక (Primary), ప్రాథమికోన్నత (Upper Primary), మాధ్యమిక (Secondary), మాధ్యమికోన్నత (Higher Secondary) పాఠశాలల స్థాయిల వరకు వివిధ స్థాయిలలో వ్యవస్థల పని తీరును మెరుగుపరచడం మరియు పాఠశాల విద్యా నాణ్యతను ఫలితాలను మెరుగుపరిచే దిశగా ప్రోత్సహిస్తుంది/మద్దతు నిస్తుంది. ఈ పథకం ప్రకారం పాఠశాల విద్య అంటే పూర్వప్రాథమిక (ప్లే స్కూల్, కిండర్ గార్డెన్; సెకండరీ మరియు సీనియర్ సెకండరీ స్థాయిల వరకు మద్దతు అందిస్తుంది.)

సుస్థిర అభివృద్ధి లక్ష్యం / గమ్యం (Sustainable developmental goal 4.1) ప్రకారం 2030 వ సంవత్సరం నాటికి ప్రపంచ దేశాలలోని బాలబాలికలందరూ ఉచిత, సమానమైన నాణ్యమైన ప్రాథమిక

మరియు మాధ్యమిక విద్యను పొందాలని నిర్దేశిస్తోంది. ఆయా తరగతులలో బాలబాలికలు సమర్థవంతమైన అభ్యసన ఫలితాలు సాధించేలా తయారుచేయాలని చెబుతుంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుణాత్మకంగా సాధించడమే సమగ్ర శిక్షా పథకం లక్ష్యం. సుస్థిరాభివృద్ధిలక్ష్యం 4.5 ప్రకారం 2030 నాటికి విద్యలో లింగ అసమానతలు (gender disparities) తొలగించాలని, దేశీయ / స్థానిక ప్రజలు, హానికారక పరిస్థితులలో జీవిస్తున్న పిల్లలతో సహా బలహీన, అట్టడుగు వర్గాల పిల్లలందరికీ నాణ్యమైన విద్య మరియు వృత్తిశిక్షణకు సమాన అవకాశాలు కల్పించాలని తెలిపింది.

**మనం ప్రతిస్పందిద్దాం (Let Us Reflect)**

- విద్యలో లింగ అసమానతలను తొలగించడం అనే ప్రక్రియ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ఎలా సహాయపడుతుంది?
- మీ పాఠశాల / సంస్థకు సంబంధించి ప్రత్యేక అవసరాల అభ్యాసకుడు (child with special needs) అతను / ఆమె అభ్యసనాన్ని / విద్యను విజయవంతంగా పూర్తిచేసిన ఏదైనా అభ్యసన ప్రక్రియ గురించి మీ సహోద్యోగితో పంచుకోండి.

## సమగ్ర శిక్షా పథకం లక్ష్యాలు (Objectives of the Scheme)

- నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం.
- పాఠశాల విద్యలో సామాజిక మరియు లింగ అంతరాలను తగ్గించడం (Reducing social And gender disparitics).
- పాఠశాల విద్యలో అన్ని స్థాయిలలో సమ్మిళితత్వానికి (inclusiveness) మరియు సమానత్వానికి (equity) హామీ ఇవ్వడం.
- పాఠశాల స్థాయిలో కనీస అభ్యసన స్థాయిలు.
- ఉచిత మరియు నిర్బంధ విద్య (Right to Education Act) చట్టం 2009 – అమలుకు రాష్ట్రాలకు సహకరించడం.
- ఉపాధ్యాయ వృత్తి పూర్వ (Pre Service) వృత్యంతర (In-service) శిక్షణల కొరకు నోడల్ ఏజెన్సీలుగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణామండలి (SCERT), డైట్ (DIET) లను బలోపేతం చేయడం మరియు ఆధునికీకరించి మెరుగు పరచడం.

## సమగ్ర శిక్ష పథకం లక్షణాలు (Features of the Scheme)

- పాఠశాలలను అన్ని ప్రాంతాలలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నాణ్యమైన పాఠశాల విద్యను అందించడం. సీనియర్ సెకండరీ / ఇంటర్మీడియట్ స్థాయివరకూ పాఠశాలలను ఉన్నతీకరంచడం / స్థాయి పెంచడం.

- పాఠశాలలకు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండేలా సరైన మౌలిక సదుపాయాలు సమకూర్చడం.
- పాఠశాలల గ్రంథాలయాలను బలోపేతం చేయడం కోసం పాఠశాల గ్రాంటును 5,000 నుండి 20,000 వరకూ పెంచడం. కాంపోజిట్ స్కూల్ (గ్రాంటును 25,000 నుండి లక్ష వరకు పెంచడం (విద్యార్థుల సంఖ్య ఆధారంగా) ఈ గ్రాంటునుండి 10 శాతం స్వచ్ఛతా కార్యాచరణ ప్రణాళిక కోసం ఖర్చు చేయాలి.
- క్రీడా పరికరాలకు వార్షిక గ్రాంటు రూ.5,000/- ప్రాథమిక పాఠశాలలకు రూ.10,000/- ప్రాథమికోన్నత పాఠశాలలకు, మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత పాఠశాలలకు (Secondary and Senior Secondary Schools) కు రూ.25000/- కేటాయించడం.
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (CWSN) సంవత్సరానికి 3500/- (నెలకు 200 స్టైఫండ్‌తో కలిసి) 1 నుండి 12వ తరగతి వరకూ కేటాయించుట (CWSN) బాలికలకు.
- ప్రతి విద్యార్థికి సమరూప దుస్తుల కొరకు (uniforms) రూ.600/- కేటాయించుట.
- ప్రతి విద్యార్థికీ పాఠ్యపుస్తకాలకు 250 నుండి 400 వరకు కేటాయించుట.
- ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలు/నైపుణ్యాలు పెంచడానికి రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి (SCERT) మరియు జిల్లా విద్యా శిక్షణా సంస్థలను (DIETS) బలోపేతం చేయుట.
- స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ బోర్డులు మరియు డైరెక్టుటు హోమ్ (DTH) చానెల్స్ ద్వారా విద్యా బోధనా అభ్యసన ప్రక్రియలో మెరుగైన డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం / ఉపయోగించడం
- ఉచిత నిర్భంద విద్యా హక్కు చట్టం (RTE) సెక్షన్ 12 (1) (సి) ప్రకారం ఫీజు రీయింబర్స్ మెంటుతో సహా అన్ని నిబంధనల అమలు కోసం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు మద్దతు/సహాయం అందించుట.
- సంక్లిష్ట ప్రాంతాలలో విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్ళను నెలకొల్పుట.
- సమతల్య విద్యాభివృద్ధి (Balanced Educational development) ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు/ప్రాంతాలలో (Educationally backward blocks) వామపక్ష తీవ్రవాద ప్రాంతాలలో (LWES), ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిన జిల్లాలు (Special focused districts) సరిహద్దు ప్రాంతాలు మరియు నీతి ఆయోగ్ గుర్తించిన 115 / 117 ఆకాంక్షిత జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడం (Aspirational dists) ప్రాధాన్యత ఇచ్చుట.

**ప్రతిస్పందిద్దాం :** సమగ్ర శిక్షా పథకం లక్షణాలను దృష్టిలో పెట్టుకొని ఈ శీర్షికను మీరు ఏ విధంగా సమర్థిస్తారు?

ఈ పథకం ప్రధాన ప్రాధాన్యతలు రెండు. పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియల నాణ్యతను మెరుగుపరచడం, మరియు అన్ని స్థాయిలలో, దశలలో విద్యార్థులందరిలో అభ్యసన ఫలితాలు మెరుగు పరచడం. ఈ పథకం నిబంధనల పరిధికి లోబడి వివిధ కార్యక్రమాలకు ప్రణాళిక రచన మరియు అమలుకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు పూర్తి స్వేచ్ఛ నివ్వడానికి ఈ పథకం ప్రతిపాదించింది. విద్యార్థుల నమోదు బాధ్యతలకు కట్టుబడి ఉండటం (Committed liabilities) అభ్యసన ఫలితాలు మరియు వివిధ పనితీరు సూచికలు (PGI) ఆధారంగా లక్ష్యాత్మక ప్రమాణాల ఆధారంగా నిధులు కేటాయించాలని ప్రతిపాదించారు.

పాఠశాల విద్య వివిధ స్థాయిలలో (ప్రాథమిక దశనుండి ప్రాథమికోన్నత, ప్రాథమికోన్నత నుండి సెకండరీ హయ్యర్ సెకండరీ దశలకు) పరివర్తన రేట్లు (Trnsition) మెరుగుపరచడానికి ఈ పథకం సహకరిస్తుంది. దీనిద్వారా విద్యార్థులందరికీ సార్వత్రిక విద్య అందుబాటు (Universal Access) ప్రోత్సహించడంలో ఈ పథకం సంపూర్ణ మద్దతు ఇస్తుంది. ఉపాధ్యాయ విద్య ఏకీకరణ పాఠశాల విద్యలో విభిన్న/వివిధ సహాయక నిర్మాణాల మధ్య ఏకీకృతమైన శిక్షణా క్యాలెండర్, బోధనలో నవకల్పనలు, వినూత్న ఆవిష్కరాలు మార్గదర్శకత్వం మరియు పర్యవేక్షణ వంటి వాటి ద్వారా అనుసంధానించడానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకం రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ (SCERT) ను నోడల్ ఏజెన్సీగా మార్చడానికి వీలుకల్పిస్తుంది. SCERT ఉపాధ్యాయుల అవసరాలను మదింపు చేసి మరియు గతిశీలకం (dynamic) గా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తుంది. ఇది అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అన్నీ వర్గాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెస్తుంది.

## పథకం అమలు (Implementation of the Scheme)

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పాఠశాల విద్యలో ఈ పథకాన్ని రాష్ట్ర అమలు సంస్థ / స్టేట్ ఇంప్లిమెంటేషన్ సొసైటీ ద్వారా కేంద్రప్రాయోజిత పథకంగా (Centrally Sponsered Scheme) గా అమలు చేస్తున్నారు. జాతీయ స్థాయిలో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నాయకత్వంలో పాలకమండలి, మరియు పాఠశాల విద్య మరియు అక్షరాస్యత కార్యదర్శి నేతృత్వంలోని ప్రాజెక్టు అప్రూవల్ బోర్డ్ (PAB) ఏర్పాటు చేశారు. ఆర్థిక నిబంధనలను సవరించడానికి మరియు ఆమోదించడానికి పాలక మండలికి అధికారం ఉంది. ఈ పథకం సమగ్ర అమలుకు వివరణాత్మక మార్గదర్శకాలు రూపొందించారు. ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (Ed.CIL) లోని సాంకేతిక మద్దతు సమూహం (టెక్నికల్ సపోర్ట్ గ్రూపు) T.S.G. ఈ విభాగానికి సహాయం చేస్తుంది. సర్వశిక్షా అభియాన్ పూర్వపు పథకాల సాంకేతిక సహాయక బృందాలను విలీనం చేయడం వల్ల, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ (RMSA) మరియు ఉపాధ్యాయ విద్యలను ఏకీకృతం చేసి విద్య యొక్క నాణ్యత పెంచాలని భావిస్తున్నారు. ఈ పథకం అమలుకు అయ్యేవ్యయాన్ని ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం,

మేఘాలయ, సిక్కిం మరియు త్రిపుర మరియు జమ్ము మరియు కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలకు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య నిధుల భాగస్వామ్యం ఉంది.

జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ మరియు శాసనసభ ఉన్న అన్ని ఇతర రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు 100 శాతం నిధులు కేంద్రం గ్రాంటు ఇస్తుంది. ఇది అక్టోబర్ 2015లో కేంద్రప్రాయోజిత పథకాల యొక్క హేతుబద్దీకరణపై నియమించిన ముఖ్యమంత్రుల యొక్క ఉపసంఘం యొక్క సిఫార్సులకు అనుగుణంగా ఉంది.

## సమగ్ర శిక్షాపథకం వివిధ విభాగాలు

### పూర్వ ప్రాథమిక పాఠశాల విద్య (Pre School Education)

పలు పరిశోధనల అధ్యయనాల తర్వాత పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యతను సమగ్రశిక్షా గుర్తించింది. బహుళ పరిశోధనలు అధ్యయనాలలో సూచించిన నాణ్యమైన పూర్వప్రాథమిక పాఠశాల విద్య పాఠశాలలో పిల్లల పురోగతి మరియు విజయాన్ని పెంచడమే కాక భవిష్యత్ వృద్ధి అభ్యసనం మరియు అభివృద్ధికి పునాది వేయడానికి సానుకూల దృక్పథాలను, నేర్చుకోవాలనే అభిలాషను అభివృద్ధి చేస్తుంది. అందువల్ల పిల్లలకు నాణ్యమైన పూర్వపాఠశాల విద్య (ప్రీ-స్కూల్) అనుభవాలను అందించడం / కల్పించడం అత్యవసరం. సమగ్ర శిక్షా పథకం ద్వారా పూర్వ పాఠశాల విద్య కార్యక్రమాన్ని ప్రస్తుతం ఉన్న "పడే భారత్ బడే భారత్" (Padhe Bharath, Bade Bharath) గా ఒక కీలకమైన నాణ్యమైన విద్య నందించే అంశంగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో "ప్రారంభ గణితాభ్యసనం" ప్రారంభ సహితాభ్యసనం (గణితానికి సంబంధించి పునాది సంఖ్యా భావనలపై) దృష్టి పెట్టడం జరుగుతుంది. స్థాయిని బట్టి పూర్వ పాఠశాల విద్య నుండి ప్రాథమిక దశలోని ప్రారంభ తరగతులు 1 నుండి 3 వరకూ విస్తరించవచ్చు.

> పాఠశాల విద్యలో నాణ్యతను సాధించడానికి పూర్వ పాఠశాల విద్య చాలా ప్రాధాన్యత కల అంశమని మీరెందుకు భావిస్తున్నారు? ఎలాంటి సవాళ్ళను ప్రీ స్కూలు విద్యను అమలు చేయటంలో మీ రాష్ట్రంలోనూ, మీ కేంద్ర పాలిత ప్రాంతంలోనూ ఎదుర్కొంటున్నారు?

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాఠశాలల్లో పూర్వ పాఠశాల విద్యను అందించడానికి చేస్తున్న కృషికి సమగ్ర శిక్షా మద్దతు, సహకారం అందిస్తుంది. ఇది సమీకృత శిశు అభివృద్ధి పథకం శాఖతో కలిసి సమన్వయంతో ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీల ఏర్పాటు, ప్రీస్కూల్ పాఠశాల విద్య ప్రణాళిక అభివృద్ధికి సాధ్యమైన సహకారం అందిస్తుంది. పూర్వ పాఠశాల విద్య కార్యక్రమం వ్యవధి రెండు సంవత్సరాలు. అంటే 4-6 సంవత్సరాల వయస్సు పిల్లలకు అందిస్తారు. యూడైస్ 2015-16 డేటాప్రకారం మనదేశంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలలోనే 41.3% అంగన్‌వాడీలు ఉన్నాయి. (Co-located) 3-6 సంవత్సరాలు వయస్సుగల పిల్లలను కలిగి ఉన్న సగ అంగన్‌వాడీ 4-6 సంవత్సరాల వయస్సుగల పిల్లలను ప్రీస్కూల్ /

పూర్వ ప్రాథమిక పాఠశాలల పిల్లలుగా పరిగణిస్తారు. యూడైస్ 2016-17 ప్రకారం ప్రాథమిక విభాగంలో 12.36 లక్షల పాఠశాలల్లో 2.94 లక్షల పాఠశాలలు 24% వాటాగా ప్రీ ప్రైమరీ విభాగాలు ఉన్నాయి. 1.36 కోట్లమంది పిల్లలు పూర్వ పాఠశాల (ప్రీ ప్రైమరీ) విభాగాలలో (రెండు విభాగాలు) చేరారు. అందులో కేవలం 0.36 కోట్లు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) మరియు ఉపాధ్యాయ విద్య (T.E.) లకు చెందిన సాంకేతిక సహాయక బృందాలను (TSG) లను విలీనం చేయడం ద్వారా రాష్ట్రాలు ఏకీకృత ప్రణాళికను తీసుకురావాలని భావిస్తున్నాయి. విద్య యొక్క నాణ్యత అందుబాటు మరియు సమానత్వాలకు సంబంధించిన క్రియాత్మక రంగాలలో తగిన పాఠ్యాంశాల అభివృద్ధి మరియు అభ్యసన కార్యకలాపాలు, బోధనా పద్ధతులు / ప్రక్రియలు (పెడగాజికల్ ప్రాసెసస్) మరియు మదింపు (Assessment) ఉపాధ్యాయుల వృత్తిపరత్వ అభివృద్ధి మరియు సమాజ భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధి, అంగన్‌వాడీ కార్యకర్తల బోధన సామర్థ్యం పెంపొందించడం, పాఠశాల ఉపాధ్యాయులకు మరియు ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శకత్వం, మద్దతు అందించడం, పూర్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి పాఠశాలకు మూడు లక్షల గ్రాంటు ప్రతిపాదించారు.

## పాఠశాల గ్రంథాలయాలను బలోపేతం చేయడం-గ్రాంటు

2018-19 నుండి నూతనంగా ప్రారంభించిన పఢే భారత్-బఢే భారత్ కింద కార్యకలాపాలు పూర్తి చేయడానికి మరియు విద్యార్థులందరిలో పఠన అలవాట్లను పెంచడానికి పాఠశాల గ్రంథాలయాలను బలోపేతం చేయడం జరుగుతుంది. పుస్తకాలను భద్రపరిచే సదుపాయాలతో సహా ప్రభుత్వ పాఠశాలలలో గ్రంథాలయ పుస్తకాల కొనుగోలుకు ఈ పథకం నిధులు మంజూరు చేస్తుంది. జాతీయ సాధన సర్వే 2017 ద్వారా జరిగిన మదింపు పిల్లలు పుస్తకాలు పఠించడం వల్ల వారిలో పఠన అలవాట్లను చేయడం జరిగుతుంది.

1. ప్రాథమిక పాఠశాలలకు 5,000.
2. ప్రాథమికోన్నత పాఠశాలలకు 10,000.
3. కాంపోజిట్ ఎలిమెంటరీ స్కూళ్ళకు (Class 1 to 8) రూ. 13,000.
4. సెకండరీ పాఠశాలకు 9,10 తరగతులకు 10,000.
5. 6 నుండి 12 తరగతుల సీనియర్ సెకండరీ పాఠశాలలకు 15,000/-.
6. కాంపోజిట్ సెకండరీ పాఠశాలలకు 1 నుండి 10 తరగతుల వరకూ 15000.
7. కాంపోజిట్ సెకండరీ స్కూళ్ళకు 9 నుండి 12 తరగతులు 15000.
8. సీనియర్ సెకండరీ స్కూళ్ళకు (11, 12 తరగతులు / ఇంటర్ మీడియట్) 10,000.
9. కాంపోజిట్ సీనియర్ సెకండరీ పాఠశాలలకు 1 నుండి 12 తరగతులు ఉన్నవాటికి 20,000.

(PBBB) పడేభారత్ బఢేభారత్ లక్ష్యం ఏమిటంటే ప్రాథమిక స్థాయినుండి హయ్యర్ సెకండరీ / ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులలో పఠన ప్రక్రియలను / సామర్థ్యాలను మెరుగుపరచడానికి పాఠశాల గ్రంథాలయాలకు దినపత్రికలు, పుస్తకాలు, మేగజైన్లు సమకూర్చి గ్రంథాలయాలను ఎప్పటికప్పుడు ఆధునికీకరిస్తూ పాఠశాల విద్యార్థులను స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దాలి.

- ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ఈ కింది కృత్యం చేయాలి. గడచిన 5 సంవత్సరాలలో పిల్లలో పుస్తకాలు చదవడానికి ఇష్టపడతారో చార్ట్‌మీద రాసి ప్రదర్శించమనాలి. పాల్గొన్న వారందరూ పిల్లలకు ఉపయోగపడే పుస్తకాల పేర్లు వారి వారి పాఠశాలల గ్రంథాలయాల కొరకు సేకరించమని చెప్పాలి. జాబితా రూపొందించమని చెప్పాలి.




గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థుల ఫొటోలు

## సమగ్రశిక్షా మంజూరు చేసే క్రీడానిధి – ఖిలే ఇండియా

పాఠశాలల్లో క్రీడలు పిల్లలకు మరియు విద్యావ్యవస్థకు పలు ప్రయోజనాలు / ఉపయోగాలు కలుగజేస్తాయి. క్రీడలు శారీరక, సామాజిక, జ్ఞానాత్మక అంశాల అభివృద్ధికి మానసికాభివృద్ధికి దోహదం చేస్తాయి. ఆరోగ్యం కోసం ఏరోబిక్, ఎనరోబిక్ శారీరక వ్యాయామాల పాత్రపై అవగాహన పెంచడమేకాదు ఆత్మ విశ్వాసాన్ని కూడ పెంచుతాయి.




క్రీడాపోటీలు నిర్వహిస్తున్న ఫోటోలు (A.P. పాఠశాలలని)

క్రీడలవల్ల సహనం, గౌరవం వంటి సాంఘిక నైపుణ్యాలు అలవడతాయి. ఇతరులతో సులభంగా

కలవడం, భావప్రసార నైపుణ్యాలు విభిన్న సామాజిక పాత్రలు పోషించడం, జట్లలో, సమూహాలలో సర్దుబాటుతో పని చేయడం లాంటి లక్షణాలు పెంపొందే అవకాశం ఉంది.

### పిల్లల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆటలు మరియు క్రీడలలో పాల్గొనడానికి వారికి అవకాశాలు ఇవ్వడం

సమగ్ర శిక్షా పథకం ద్వారా మొట్టమొదటిసారిగా క్రీడా పరికరాల కొనుగోలుకు స్పోర్ట్స్ గ్రాంట్ మంజూరు చేశారు. ప్రాథమికోన్నత, మాధ్యమిక, మాధ్యమికోన్నత (సీనియర్ సెకండరీ) పాఠశాలలకు 25000 రూపాయల వరకు ఇండోర్ పది వేల రూపాయలు ఔవుట్‌డోర్ ఆటలకోసం క్రీడాసామగ్రి కొనుగోలుకు గ్రాంట్ ఇస్తున్నారు.

### కాంపోజిట్ స్కూల్ గ్రాంట్

ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ వార్షిక పునరావృత (Annual recovering గ్రాంటు grant) అందుతుంది. ఇది పాఠశాలల్లో పాడైపోయిన, పనికిరాని క్రీడా పరికరాలను బాగు చేయడానికి వినియోగించాలి. ఈ గ్రాంటు ఆటలు, క్రీడాపరికరాలు ప్రయోగ శాలలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటర్నెట్, నీరు, బోధనా సామగ్రి వంటి ఇతర పునరావృత ఖర్చులకు ఉపయోగించవచ్చు. ఈ గ్రాంటు దిగువ పట్టికలో వివరించిన విధంగా పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి సంవత్సరానికి 25000 రూపాయల నుండి 100000 వరకు ఉంటుంది.

| పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య | (స్కూల్ గ్రాంటు) పాఠశాల గ్రాంటు |
|---|---|
| ≤ 100 | రూ. 25000/- (10% కనీసం 2500/- స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కోసం) |
| > 100 ≤ 250 | రూ. 50000/- (కనీసం 5000/- స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |
| > 100 ≤ 1000 | రూ. 75000/- (కనీసం 7500/- స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |
| > 1000 | రూ. 1,00,00/- (కనీసం రూ. 10,000/- స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |

### సమ్మిళిత విద్యను అమలు పరచడం (Promoting inclusive education)

పాఠశాల విద్యర్థులలో అమలైన పూర్వపు విద్యా పథకాలైన సర్వశిక్షా అభియాన్ (SSA), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ (RMSA), విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రత్యేకావసరాలున్న పిల్లలను కలుపుకుపోవడం ఒక ముఖ్య ఉద్దేశ్యంగా ఉండేది. 2018-19 సంవత్సరం నుండి సమగ్రశిక్షా పథకం

ద్వారా ప్రత్యేక అవసరాలున్న పిల్లలతో సహా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యనందించడానికి ప్రాధాన్యతనిస్తోంది. సమగ్ర శిక్షాకింద ఒక ముఖ్యమైన కార్యక్రమం CWSN యొక్క గుర్తింపు మరియు మదింపు, సహాయ ఉపకరణాలు, దిద్దుబాటు శస్త్రచికిత్సలు, బ్రెయిలీ పుస్తకాలు పెద్దముద్రణా పుస్తకాలు మరియు సమరూప దుస్తులు, చికిత్సాసేవలు, బోధనాభ్యసన సామగ్రి అభివృద్ధి (TLM) వంటి వివిధ విద్యార్థి ఆధారిత కార్యకలాపాలకు ఈ పథకం ఆర్థిక మద్దతు ఇస్తుంది. CWSN యొక్క స్వభావం మరియు అవసరాల గురించి సానుకూల వైఖరి మరియు అవగాహన కల్పించడానికి పరికరాలు, వాతావరణ కల్పన మరియు ఓరియంటేషన్ కార్యక్రమం బోధనా సామగ్రి కొనుగోలు చేయడం / అభివృద్ధి చేయడం, ప్రత్యేక అధ్యాపకులు (స్పెషల్ ఎడ్యుకేటర్లు) మరియు పాఠ్యాంశాల అనుసరణపై సాధారణ ఉపాధ్యాయులకు శిక్షణ, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (6-14) సంవత్సరాల వయస్సులోపు ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు (RTE) చట్టం, 2009 అమలుకు కూడ ఈ విభాగం ఆర్థిక సహాయం చేస్తుంది.






సంకేతభాష బోధన – హెలెన్ కెల్లర్ Photograph, The DARK Amoths photograph

ప్రస్తుతం సమగ్ర శిక్షా పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ 1 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు నిరంతరాయంగా బాలికలకు నెలకు రూ.200 చొప్పున స్టైఫండ్ రూపంలో నేరుగా నగదు బదిలీ (DBT) ద్వారా అందిస్తోంది. ఇది 9 నుండి 12 తరగతుల్లోని ప్రత్యేకావసరాలున్న పిల్లల (CWSN) కోసం ఒక్కొక్కరికి రూ.3000 నుండి 3500 సంవత్సరానికి పెంచడం జరిగింది. దీనికి అదనంగా పాఠశాలలల్లో ప్రత్యేక అవసరాలున్న పిల్లల అవసరాలకు తగిన విధంగా పరిష్కరించడానికి ప్రత్యేక మానవ వనరుల మద్దతు (ప్రత్యేక ఉపాధ్యాయుల (special educators) జీతానికి ఆర్థిక సహాయం) కూడ అందుబాటులో ఉంచారు.

## కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (KGBVs)

సమగ్రశిక్ష యొక్క ప్రధాన లక్ష్యం. పాఠశాల విద్యలోని అన్ని స్థాయిల్లో లింగ మరియు సామాజిక అంతరాలను పూరించడం / తగ్గించడం. బాలికల విద్యను ప్రోత్సహించడానికి ప్రస్తుతం ఎలిమెంటరీ స్థాయి వరకు ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ విద్యాలయాలను 8 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు విస్తరించారు. ఈ పథకం ప్రకారం బాలికల పాఠశాలల్లో 12 వ తరగతి వరకూ బాలికలు కల వసతి గృహాలతో సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తారు.

ఈ పథకం 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకూ చదువుకోవాలనుకునే 10-18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గుణాత్మక నాణ్యమైన విద్యను అందిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసీ, మైనారిటీ వర్గాలు మరియు దారిద్ర్య రేఖకు దిగువన గల కుటుంబాలకు చెందిన ఇతర వెనుకబడిన సమూహాలకు చెందిన బాలికలకు 6 నుండి 12 వ తరగతి వరకు పాఠశాలలను అందుబాటులో ఏర్పాటుచేసి విద్యను అందిస్తున్నారు. ప్రస్తుతం కస్తూరిబా గాంధీబాలికా విద్యాలయాలు ఎలిమెంటరీ స్థాయి (8వ తరగతి) నుండి సీనియర్ సెకండరీ / ఇంటర్మీడియట్ స్థాయివరకూ విస్తరిస్తున్నారు.

విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో మరియు బాలికల కోసం ఆశ్రమ పాఠశాలలేని చోట 6, 7 తరగతులు చదివే బాలికలకు కనీసం ఒక రెసిడెన్షియల్ పాఠశాల సౌకర్యాన్ని ఈ పథకం అందిస్తుంది.

10-18 సంవత్సరాల వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ వర్గాలు మరియు దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాలకు (Below poverty line) చెందిన బాలికలు 6 నుండి 12 తరగతులలో చదువుకోవాలనుకునే వారికి విద్య నందించటమే పథకం యొక్క లక్ష్యం. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రాంట్లతో పాటు మానవవనరులు (బోధన బోధనేతర సిబ్బంది) జీత భత్యాలకయ్యే వ్యయంలో సహా అన్ని ఖర్చులకు సమగ్రశిక్షా పథకం ద్వారా పునరావృతం (Recurring) గ్రాంట్ల రూపంలో అందిస్తుంది. గ్రాంటు వివరాలు ఇలా ఉన్నాయి.

1. 6 నుండి 8 తరగతుల KGBV లకోసం సంవత్సరానికి 60 లక్షలు
2. 6 నుండి 10 తరగతుల KGBV లకు సంవత్సరానికి 80 లక్షలు
3. 6 నుండి 12 తరగతుల KGBV కోసం సంవత్సరానికి కోటి రూపాయలు
4. బాలికల వసతి గృహాలు (Stand Alone Girls Hostels) 9 నుండి 12 వ తరగతి వరకూ సంవత్సరానికి 25 లక్షలు.

2018-19 వరకు మంజూరు చేసిన మొత్తం 5970 KGBV లలో ప్రస్తుతం 4841 KGBV లు పనిచేస్తుండగా 5.91 లక్షల నుండి బాలికలు KGBV లల్లో చేరారు. 2018-19 సంవత్సరంలో 35 కొత్త KGBV లను మంజూరు చేశారో 1232 KGBV లను 8 వ తరగతి నుండి 10/12 తరగతులకు అప్‌గ్రేడ్ చేశారు.

## ఆత్మరక్షణ / స్వీయరక్షణ శిక్షణ (Self Defence Training)

లింగ ఆధారిత హింస మనదేశాభివృద్ధిని ప్రభావితం చేసే అతిపెద్ద సమస్య.



దురదృష్టవశాత్తు నివేదించబడని వాటి గురించి సమాచారం (డేటా) అందుబాటులో లేదు.

## ఆత్మరక్షణ విద్య (Self Defence Training)

దేశ వ్యాప్తంగా బాలికలపై పెరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని వారి భద్రత మరియు రక్షణకు అన్ని పాఠశాలల్లో ఆత్మరక్షణ శిక్షణ ఇవ్వడం అవసరం. ఆత్మరక్షణ అనేది బాలికలు తమ పరిసరాల గురించి మరింత తెలుసుకోవడం మరియు ఎప్పుడైనా ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండటానికి సహాయపడే జీవననైపుణ్యం. ఆత్మరక్షణ శిక్షణ ద్వారా బాలికలు తమను తాము రక్షించుకోవడానికి మానసికంగా మేధోపరంగా మరియు శారీరకంగా బలంగా ఉండటం నేర్పుతారు. ఈ శిక్షణా పద్ధతులు బాలికలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. బాలికలందరూ సెకండరీ మరియు ఉన్నత సెకండరీ స్థాయి చదువులు కొనసాగించడానికి ప్రోత్సహించడానికి మరియు పరివర్తనకు (Transition) ఈ శిక్షణ ఊతమిస్తుంది. పాఠశాలల్లో బాలికలు బడి మానేయడం (drop out) తగ్గుతుంది.

ఆత్మరక్షణ శిక్షణ ద్వారా బాలికలు వారి మౌలిక (Core) బలాన్ని పెంచుకోవడం గురించి బోధిస్తారు. ప్రమాదకరమైన దాడులు చేసే వ్యక్తులను అడ్డుకోవడానికి ఒక వ్యూహాత్మక దాడి పదునైన కిక్ లేదా పంచ్ చాలు. మార్షల్ ఆర్ట్ శిక్షణ అవసరం లేదు. కీచైన్, దుపట్టా / పైట, మఫ్లర్, బ్యాగ్‌లు, పెన్‌లు, పెన్సిల్ నోట్‌పుస్తకాలే మెరుగైన ఆత్మరక్షణ ఆయుధాలుగా తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకునేలా బాలికలకు శిక్షణ ఇస్తారు. సమగ్రశిక్షా పథకం కింద బాలికల నమోదు బాగా ఉన్న కో–ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకు రూ.3000 చొప్పున ఆత్మరక్షణ శిక్షణ కోసం అందిస్తున్నారు. ఈ శిక్షణ 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థినులకు ఉద్దేశించబడింది. కస్తూరీబా గాంధీ బాలికా విద్యాలయంలో ఈ సహాయాన్ని పొందుతారు. మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం, పోలీస్‌శాఖ, హోమ్‌గార్డు ఎన్‌సిసి లేదా ఇతర ప్రభుత్వ పథకాలలో అనుసంధానిత నిర్భయ విధి కింద కూడ ఆత్మరక్షణ శిక్షణ కోసం బాలికల పాఠశాలల నిధులు పొందే అవకాశం ఉంది.

## పాఠశాల భద్రత (School Safety)

పిల్లలు గౌరవంగా జీవించే మరియు సురక్షితమైన అభివృద్ధికి అనుకూలమైన వాతావరణంలో విద్యను పొందే హక్కు ఉంది. పాఠశాల భద్రత అంటే కేవలం మౌలిక సదుపాయాలు మరియు భౌతిక భద్రతకు మాత్రమే పరిమితమై చూడకుండా విస్తృత కోణం నుండి చూడాలి. పాఠశాలల్లో భద్రతా పరమైన సమస్యలు బెదిరింపు, శారీరక హింస, లైంగిక హింస మరియు మానసిక వేధింపులు, శారీరక దండనలు మొదలైనవి. కొన్ని తీవ్రమైన కేసులలో మరణానికి కూడ దారి తీస్తాయి. ఈ మధ్యకాలంలో హింస మరియు విషాద సంఘటనలు, హత్య, దాడులు, రేప్‌లు పాఠశాలలో జరిగినవని నివేదికలు చెబుతున్నాయి. పిల్లలు హింస, నేర, అశ్లీలత, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని చూపించే అంతర్జాలం వీడియోల లభ్యత అధికంగా ఉన్నది. పిల్లలు మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు మరియు సిగరెట్లను సులభంగా పొందగలుగుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సహచరుల నుండి ఒత్తిడి, పరీక్షల ఒత్తిడి మరియు మానసిక ఒత్తిడుల కేసులలో ఆత్మహత్యలకు దారితీసే విపరీత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడమనేది ఒక ఆందోళన కరమైన అంశం. పాఠశాల భద్రత మరియు రక్షణ కొరకు ఒక కార్యాచరణ ప్రణాళిక (Action plan) ఉండాలి. ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సలహాదారుల వంటి వివిధ భాగస్వాములలో సంప్రదించి పాఠశాల కోసం ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తున్నారు.

పాఠశాలలలో భద్రతాంశాల సక్రమ అమలుకు ప్రతి పాఠశాలలో ఒక (కౌన్సెలర్) సలహాదారును నియమించాలి. కౌన్సెలర్లు లభించని సందర్భంలో కౌన్సిలింగ్ ప్రక్రియలలో ఉపాధ్యాయులకే శిక్షణ ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులు శిక్షణ పొందడం వల్ల విద్యార్థులలో కన్పించే కలవరపెట్టే ప్రవర్తనను వెంటనే గుర్తించి మరియు వారికి సహాయ సహకారాలందించడానికి ఈ సమీకృత (ఇంటిగ్రేటెడ్) శిక్షణా కార్యక్రమం కింద ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్, ఫోక్సో చట్టం యొక్క నిబంధనలు, జెజెచట్టం, పాఠశాల భద్రతా మార్గదర్శకాలు, హెల్ప్‌లైన్ మరియు అత్యవసర నెంబర్లు ఫిర్యాదులకు డ్రాప్‌బాక్స్ మొదలైన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. 1 నుండి 12 తరగతులున్న అన్ని పాఠశాలల్లో ఒక్కో ఉపాధ్యాయులనికి రూ. 1000/- ల చొప్పున అందిస్తున్నారు. అలాగే ప్రతి పాఠశాల భద్రతకు సంబంధించి సహాయవాణి హెల్ప్‌లైన్ అత్యవసర నంబర్లు మరియు సంప్రదించు వ్యక్తుల పేర్లతో కూడిన ఒక బోర్డును ప్రదర్శించాలి. దీనికోసం ప్రతి పాఠశాలకు 500/- రూపాయిల చొప్పున అందిస్తున్నారు.

## రంగోత్సవ్ (Rangostav)

ఇది దేశంలోని యువ అభ్యాసకులలో / విద్యార్థులలో సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పెంపొందించడానికి మానవ వనరుల అభివృద్ధి శాఖ రూపొందించిన కార్యక్రమం 2018 డిశంబరు 7 నుండి 21 వరకు రంగోత్సవ్ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

## రంగోత్సవ్ ముఖ్యలక్ష్యాలు

- పాఠశాల వాతావరణాన్ని కళ మరియు సంస్కృతి యొక్క వివిధ కార్యకలాపాల ద్వారా ఉత్సాహ భరితమైన మరియు ఆహ్లాదకరమైన ప్రదేశంగా మార్చడం విద్యార్థులతో సహా పాఠశాల ప్రాంత సమాజంలోని ప్రతి సభ్యుడు కళాత్మక ప్రతిభను మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి తగిన వేదికను సమకూర్చడం.
- ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని మరియు భిన్నత్వాన్ని వారి వయస్సుకు తగ్గరీతిగా ప్రదర్శిస్తారు. తద్వారా దేశంలోని వివిధ రకాల సంస్కృతులు, రంగోత్సవ్ భాషలు, ఆహారం మరియు ఆచారాలను అర్థం చేసుకోవడం అభినందించడానికి వీలుకల్పిస్తుంది.
- ఏక్‌భారత్-శ్రేష్టభారత్ (Ekbharath, Sreshtabarath) లక్ష్యాలను సాధించడానికి చక్కటి ప్రణాళికతో కూడిన కార్యకలాపాల ద్వారా జాతీయ సమైక్యత స్ఫూర్తిని కొనసాగించడం.

- రంగోత్సవ్ తర్వాత కూడ పాఠశాల దినచర్యలో ప్రతిరోజూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రోత్సహించడానికి నిరంతర సాధన ద్వారా ఈ కార్యక్రమం కొనసాగిస్తారు.
- రంగోత్సవ్‌కు మంచి స్పందనలు లభించాయి. ఇది పాఠశాలలన్నీ సంపూర్ణంగా ఆహ్వానించదగిన కార్యక్రమం.
- దేశ వ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సాంస్కృతిక అంశాలపై పట్టు సాధించే విధంగా, కళాత్మక ప్రతిభను ప్రదర్శించే విధంగా రంగోత్సవ్ కార్యక్రమం ద్వారా ప్రేరణ పొందాలన్నది లక్ష్యం.
- భాషా సంఘం (Basha sangam) మరియు ఇతర పాఠశాల స్థాయి కార్యకలాపాలతో పాటు రంగోత్సవ్‌లో భాగంగా జాతీయ స్థాయిలో పిల్లల అసెంబ్లీ మరియు ఇంటిగ్రేషన్ క్యాంపు, జాతీయ స్థాయి జానపదనృత్యం, జాతీయ స్థాయి పాత్ర పోషణ (Roll Play) కళా ఉత్సవ్, సంగీత కళాసంగం మరియు అంతర పాఠశాల బ్యాండ్ పోటీలను కూడ నిర్వహిస్తారు.

**పాఠశాల ఆధారిత మదింపు (School Based Assessment) జాతీయ వార్షిక సాధనా సర్వే (National Achivement Survey)**

అభ్యసన ఫలితాలను నిష్పాక్షికంగా అంచనా వేయడానికి ఈ విభాగం ఇప్పటికే బాహ్య మూల్యాంకనం అయిన జాతీయ సాధన సర్వే (National Achievement సర్వేను) క్రమం తప్పకుండా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించింది. భాగస్వాములందరితో పరస్పర చర్చలు వివరణాత్మకంగా, లోతుగా మేధోమథనం చేసి దీనిని అభివృద్ధి చేశారు. 2017 నవంబరులో నిర్వహించిన జాతీయ సాధన సర్వేఫలితాలు ఇప్పటికే విద్యాక్షేత్రంలోని భాగస్వాములు అందరికీ అందుబాటులో ఉన్నాయి. విశ్లేషణ కూడ అందుబాటులో ఉంది.

2017 నవంబరులో 2.2 మిలియన్ల మంది విద్యార్థులకు నిర్వహించిన NAS సర్వేనుండి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా మరియు NCERT చేత నిర్దేశించబడిన అంశాల ఆధారంగా పైలట్ సర్వే చేసి అభ్యసన ఫలితాలను మెరుగు పరచడానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించారు. ఎలిమెంటరీ స్థాయిలో 2019లో అభ్యసన ఫలితాలను అంచనా వేయడానికి ఫైలెట్ ప్రాజెక్టును పాఠశాల స్థాయిలో మదింపును నిర్వహించాలని నిర్ణయించారు. ఇది విద్యార్థులను గుణాత్మకంగా మదింపు చేసేదిగా, ఒత్తిడిని కలిగించని, భయరహిత మూల్యాంకన ప్రక్రియగా ఉండే విధంగా రూపకల్పన చేశారు.

పాఠశాలల్లో ఆశించిన అభ్యసన ఫలితాల సాధనకు పరిమాణాత్మక మరియు గుణాత్మక మూల్యాంక పద్ధతులు సంబంధిత పాఠశాలల బాహ్య మూల్యాంకనానికి చాల ముఖ్యమైనవి. ఈ రెండు మూల్యాంకనాలు అవసరం మరియు తార్కిక కొనసాగింపును కలిగి ఉన్న ముఖ్యమైనవని భావించాలి.

## యువజన క్లబ్ మరియు పర్యావరణ క్లబ్బుల ఏర్పాటు
## (Constitution Of Youth Club And Eco Club)

విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఆత్మవిశ్వాసం మరియు ఆత్మ గౌరవం పెంపొందించడానికి, భయం, ఒత్తిడి, సిగ్గు వంటి ప్రతికూల భావోద్వేగాలను ఎదుర్కోవడానికి పాఠశాలల్లో "యువజన క్లబ్‌లు" ప్రోత్సాహాన్ని అందిస్తాయి. అర్థవంతమైన పర్యావరణ హిత కార్యకలాపాలు మరియు ప్రాజెక్టులలో విద్యార్థులు పాల్గొనడానికి పాఠశాలలోని ఎకోక్లబ్‌లు ఒకవేదిక. దీని ద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఇరుగుపొరుగు వారిని ప్రభావితం చేయడానికి మరియు వారిలో పర్యావరణ పరిరక్షణ ప్రవర్తనను ప్రోత్సహించడానికి, పర్యావరణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి ఇది సరైన వేదికగా ఉంటుంది. ఇది పాఠ్యప్రణాళిక (సిలబస్) మరియు పాఠ్యాంశాల పరిధిని దాటి పర్యావరణ పరిరక్షణ భావనలు, చర్యలను అన్వేషించడానికి విద్యార్థుల సామర్థ్యాలు బలోపేతం చేస్తుంది.

పై విషయాలను దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలల విద్యార్థుల కోసం యూత్, ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేస్తాయి. ఇక్కడ వారు పాఠశాల పనివేళల తర్వాత మరియు సెలవుల్లో చర్చలు, సంగీతం, కళలు, క్రీడలు, పఠనం మరియు శారీరక వ్యాయామం వంటి కార్యకలాపాలలో పాల్గొనడానికి సహాయపడతాయి. ఆదర్శ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు, ఆటల మైదానాలు, క్రీడా పరికరాలు, మరియు గ్రంథాలయాలను ఉపయోగించడంలో ఇవి సహాయపడతాయి. ఇవి విద్యార్థులకు అభిరుచులు నైపుణ్యాలు మరియు ఆసక్తులను అభివృద్ధి చేయడానికి సహకరిస్తాయి. యువ మరియు పర్యావరణ క్లబ్‌ల నిర్వహణకు ప్రతి ఎలిమెంటరీ పాఠశాలకు సంవత్సరానికి రూ. 15,000/- ఆర్థిక సాయం అందిస్తుండగా సెకండరీ స్థాయిలో ప్రతి పాఠశాలకు 25,000/- ప్రకారం అందిస్తున్నారు.

## రవాణా (ట్రాన్స్‌పోర్ట్) మరియు ఎస్కార్ట్ సౌకర్యం :

ఈ పథకం ఎలిమెంటరీ పాఠశాలలలోని 1-8 తరగతులలోని ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (CWSN) రవాణా మరియు ఎస్కార్ట్‌లు సౌకర్యాన్ని కల్పిస్తుంది / సమకూరుస్తుంది. భూమి లభ్యత సమస్యగా ఉన్న పట్టణప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, అతి తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు మరియు అణగారిన సమూహాలకు చెందిన ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు (CWSN) ఈ పాఠశాలలు అందుబాటులో లేవు. ఇటువంటి పిల్లలకు ఎస్కార్ట్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో భూమి లభ్యత తక్కువగా ఉండడం వల్ల పాఠశాలలు స్థాపించడం సమస్యగా ఉండడం తక్కువ జనాభా గల ప్రాంతాలు పాఠశాలలు లేని పట్టణ ప్రాంతాల అణగారిన వర్గాల పిల్లల సౌకర్యార్థం 1-8 తరగతుల విద్యార్థికి ఇచ్చే రూ. 3000 ను రూ. 6000 గా పెంచారు. దీనిని దూరం, భూభాగం మరియు రవాణా సౌకర్యం యొక్క రకాన్ని బట్టి వాస్తవంగా అయ్యే ఖర్చు బట్టి నిర్ణయించారు.

## ఉచిత సమరూప దుస్తులు మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు

ప్రభుత్వ / ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, దారిద్ర్య

రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలబాలికలందరికీ రెండు జతల సమరూప దుస్తులకోసం సమగ్ర శిక్షా పథకం కింద కేటాయింపులను రూ.400 నుండి రూ.600 కు పెంచారు.

విద్యార్థులు పాఠ్య పుస్తకాలు తప్పనిసరిగా వినియోగిస్తూ ఉండడం పాఠశాలల్లో అందించే నాణ్యమైన విద్యకు సూచిక. పాఠ్యపుస్తకం లే అవుట్ మరియు రూపకల్పన, టెక్ట్స్ మరియు కవర్ కాగితం పరిమాణం మరియు లక్షణాలు సిరా (ఇంకు) మరియు బైండింగ్ మరియు రూపకల్పన సంస్కరణ విద్యార్థుల అభ్యసనంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

రాష్ట్ర పాఠ్యాంశాలను బోధిస్తున్న మదరసాలతో సహా ప్రభుత్వ / స్థానిక సంస్థలు మరియు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని పిల్లలందరికీ పాఠ్యపుస్తకాల వార్షిక కేటాయింపు ఒక్కొక్కరికి ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయిలో రూ. 150 నుండి రూ.250, ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.250 నుండి 400 వరకు కేటాయిస్తున్నారు. గిరిజన విద్యార్థులు రాష్ట్ర భాష మరియు ఆంగ్ల భాషకు మారడానికి వీలుగా బ్రిడ్జ్ మెటీరియల్ కొరకు ప్రాథమిక స్థాయిలో / మరియు ఇతర అంశాల పాఠ్యపుస్తకాలకు రూ. 200 /- వరకు అదనంగా వినియోగించవచ్చు.

## క్లస్టర్ వనరుల కేంద్రాలు బలోపేతం : స్కూల్ కాంప్లెక్స్‌లు (A.P.) బలోపేతం

ఉపాధ్యాయులకు శిక్షణ మరియు పాఠశాలల్లో విద్యావిషయిక మద్దతు కోసం క్లస్టర్ రిసోర్స్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటని ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ కాంప్లెక్స్‌లు అంటారు. పాఠశాలల పనితీరు మెరుగుపరచడానికి విద్యా సమస్యలు బోధనా విధానాలు చర్చించడానికి క్లస్టర్ రిసోర్స్ సెంటర్లు (స్కూల్ కాంప్లెక్స్‌లు) నెలవారీ సమావేశాలు నిర్వహిస్తాయి. మౌలిక సౌకర్యాలు మరియు ఇతర సౌకర్యాలు పరిశీలించడానికి తరచుగా పాఠశాలల పర్యవేక్షణ జరపడం స్కూల్ కాంప్లెక్స్‌ల పరిపాలన బాధ్యత / ప్రధాన బాధ్యత.

వీటితో పాటు ఉపాధ్యాయుల నిరంతర వృత్తి పర అభివృద్ధి కొరకు పాఠ్యాంశాలను / పాఠ్యప్రణాళికలను (curricular support) అభివృద్ధి చేయాలి. క్లస్టర్స్ రిసోర్స్ కో ఆర్డినేటర్ / క్లస్టర్ రిసోర్స్ పర్సన్ తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి పాఠశాలల్లో విద్యా పరమైన మద్ధతు అందించాలి.

## మండల వనరుల కేంద్రం

మండల వనరుల కేంద్రాలు విద్యా వనరుల కేంద్రాలుగా వాస్తవ రూపం దాల్చవలసి ఉంది. వాటి పాత్ర విధులను విద్యాభివృద్ధికి వినియోగ పడేటట్లుగా మరల్చాల్సి ఉంటుంది. మండల వనరుల కేంద్రాలు పాఠశాలల్లో సమస్యలపై, అమలు చేస్తున్న గుణాత్మక కార్యక్రమాలపై మండల రిసోర్స్ పర్సన్లకు అవసరమైన శిక్షణ ఇచ్చి వారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. సమీకృత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యాశాఖలోని వివిధ వర్గాలు అనగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లను ఒకే వేదికపైకి తీసుకొని వచ్చి వారిని సంబంధించిన ప్రత్యేకమైన పాత్రలు బాధ్యతల గురించి ఒకే రకమైన అవగాహన కల్పించాలి. శిక్షణలో నేర్చుకొన్న వాటిని తరగతి

గదులలో సరియైన విధంగా అమలు చేస్తున్నారో లేదో పరిశీలించడానికి మండల రిసోర్స్ పర్సన్స్ క్రమంగా పాఠశాలలకు వెళ్ళి నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది వారు వారి పర్యవేక్షణ నివేదికను మొబైల్ యాప్ ద్వారా కేంద్ర సర్వర్‌కు పంపాలి పర్యవేక్షకులు పంపిన సమాచారాన్ని కేంద్ర సర్వర్ సంకలనం చేసి ఏవైనా తేడాలున్నట్లయితే అట్టి నివేదికను అవసరమైన చర్య కోసం తిరిగి ఆ పాఠశాలలకు పంపుతుంది.

## పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల శిక్షణ

పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల శిక్షణ క్లస్టర్ రిసోర్స్ కో ఆర్డినేటర్లు నిర్వహించాలి. రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన తేదీలలో ఒక విద్యా సంవత్సరంలో నాలుగు త్రైమాసిక సమావేశాల త్రైమాసిక నివేదికలు అప్‌లోడ్ చేయడానికి అలాగే పాఠశాలల్లో చేపట్టే వివిధ కార్యకలాపాలకు మద్ధతు ఇవ్వాలి. ప్రతి ఎలిమెంటరీ సెకండరీ స్థాయి పాఠశాలలకు సంవత్సరానికి రూ. 3000 రూపాయిల వరకు ఆయా పాఠశాలలను నిర్దిష్ట ప్రణాళికలకు లోబడి నిధులు అందిస్తారు.

## సమగ్ర శిక్షా యొక్క లోగో ప్రదర్శన

లోగో అనేది ఒక పథకం యొక్క దృష్టికోణం మరియు ఆశయానికి చిహ్నం. ఇది పాఠశాలకు, విద్యార్థికి, సమాజానికి స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇంతకు ముందు పాఠశాల గోడలపై పెయింట్ చేసిన SSA లోగో కమ్యూనిటీ చేత స్వీకరించబడి, పాఠశాలలను గుర్తించడానికి ఉపయోగపడింది. అందువల్ల అన్ని పాఠశాలల ప్రాంగణాలలో లోగోను ప్రముఖంగా ప్రదర్శించడం తప్పనిసరి. సమగ్ర శిక్ష లోగోతో పాటు ఈ పథకం కింద అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫాంలు మొదలైన వాటిని పాఠశాలల్లోని గోడ మీద పెయింటింగ్స్ లేదా డిస్ ప్లే బోర్డ్‌ల ద్వారా ప్రదర్శించాలి. లోగో చిత్రం (డిజైన్) MHRD చేస్తుంది.

## సరైన విశ్వసనీయ సమాచార సేకరణ వ్యవస్థ, జవాబుదారీతనం మరియు అవార్డులు

**యూడైస్ :** దేశంలోని అన్ని పాఠశాలల సమాచారాన్ని యూడైస్ ద్వారా సేకరిస్తారు 2018-19 నుండి యూడైస్ సేకరణ నవీకరించారు. కొత్త ఆన్‌లైన్‌ను పరిచయం చేయడానికి వాస్తవ సమయ సమాచారాన్ని (రియల్ టైం) డేటాను సేకరించే ప్రయత్నాలు MHRD ప్రారంభించింది. యూడైస్ అప్లికేషన్ డేటా సేకరణతో పాటు ఈ కింది లక్షణాలను కలిగి ఉంటుంది.

1. డేటా అనలిటిక్స్, డేటా విజువలైజేషన్‌తో కూడిన డాష్ బోర్డును అభివృద్ధి చేస్తారు. ఇది చాలా సంవత్సరాలుగా ఉన్న పోకడలను, ధోరణులను (trends) అధ్యయనం చేయడానికి, మరియు పురోగతిని పర్యవేక్షించడానికి సమయశ్రేణి డేటా (time series data) సమకూరుస్తుంది. ఇంకను కీలక పని తీరు సూచికలలో పురోగతిని ట్రాక్ చేస్తుంది.

2. వ్యవస్థ, GIs మ్యాపింగ్ మరియు పాఠశాలతో అనుసంధానిస్తారు. పాఠశాల రిపోర్ట్ కార్డులను ఉత్పత్తి చేస్తుంది.

3. డేటా నాణ్యతలను నిర్ధారించబడిన మూడవ పార్టీ ధృవీకరణ కోసం ప్రత్యేక మాడ్యూల్‌ను అభివృద్ధి చేశారు. దత్తాంశ సేకరణ, ఎలిమెంటరీ విద్యారంగంలో నమోదు చేయబడిన వినూత్న ఆలోచనలు విజయగాథలను ప్రజలు మీడియా లబ్ధిదారులు మరియు ప్రపంచ విద్యావేత్తలు వీక్షించడానికి ఈ విద్యా వేదిక ఏర్పడింది. UDISE+







పాఠశాల ఫోటో

## పనితీరు గ్రేడింగ్ సూచికలు (Performance Grading Index)

పాఠశాల విద్యకు చెందిన మొత్తం సూచికలతో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత కేంద్రాలను వాటి పనితీరు ఆధారంగా గ్రేడింగ్ చేయడానికి పనితీరు సూచికలు ఉపయోగపడతాయి.

1. **సూచికలు :** రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను గ్రేడ్ చేస్తుంది ఇవి ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలు / ఉపయోగపడతాయి. ఆన్‌లైన్ నియామకాలు, ఉపాధ్యాయుల బదిలీలు మరియు ఉపాధ్యాయుల, విద్యార్థుల బయోమెట్రిక్ ఈ హాజరు వంటి కొన్ని పద్ధతులను అవలంబించడానికి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను ప్రోత్సహించడానికి సూచిక ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

2. MO సూచికలను రెండు విభాగాలుగా విభజించారు. అవి ఫలితాలు మరియు పాలన ప్రక్రియలు మొదటి విభాగాన్ని నాలుగు క్షేత్రాలుగా విభజించారు అవి అభ్యసన ఫలితాలు, ఫలితాలు అందుబాటులో ఉండుట, మౌలిక సదుపాయాలు సమానత్వం మరియు ఫలితాలు రెండవ విభాగం పాలన ప్రక్రియలకు సంబంధించినది (governance) ఇది హాజరు, ఉపాధ్యాయుల సమగ్రత, సంపూర్ణత, శిక్షణ, జవాబుదారి తనాలను పారదర్శకంగా తెలుపుతుంది.

3. పనితీరు సూచికలు PGI మొత్తం 1000 పాయింట్లు కలిగి ఉంటుంది ప్రతి సూచికకు 20 లేదా పది పాయింట్లు కేటాయిస్తారు.

## షగున్ పోర్టల్ (Shagun Portal)

2017 జనవరి 18వ తేదీన గౌరవనీయ మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు షగున్ పోర్టల్ www.shagun.nic.in ప్రారంభించారు ఇందులో రెండు విభాగాలు ఉన్నాయి.

1. ఆవిష్కరణల రిపోజిటరీ (Repojitary of Innovations)

2. ఆన్‌లైన్ పర్యవేక్షణ (Online Monitoring)

## డిజిటల్ రిపొజటరీ

ఇది అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు విభిన్న పరిస్థితులలో అమలుచేస్తున్న వినూత్న మరియు విజయవంతమైన నమూనాలను / మాదిరులను ప్రదర్శించడం ద్వారా పాఠశాల విద్య గురించిన ముఖచిత్రాన్ని మార్చడానికి రూపొందించబడింది. ఇది విజయవంతమైన కార్యక్రమాలను పునరావృతం పాఠశాల విద్యలో వేగవంతమైన అభివృద్ధి కోసం కథనాలతో, పురోగమనం పై దృష్టి నిలిపే అభ్యాసాలలో కూడిన ఈ రిపోజటరీ వ్యవస్థకు తోడ్పాటుగా ఉంది. ఇందులో వినూత్న పద్ధతులు, వ్యక్తి అధ్యయనాలు, వీడియోలు, టెస్టిమోనియల్స్ మరియు చిత్రాల రూపంలో నమోదు చేయబడతాయి.




రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చిన ఆవిష్కరణలు ఈ రిపొజిటరీ ద్వారా డాక్యుమెంటు చేయబడి అందరికీ అందుబాటులో ఉంచబడతాయి షాగున్ రిపోజిటరీలో ఉత్తమ అభ్యసన విధానాల గురించిన 296 వీడియోలు, 269 వ్యక్తి అధ్యయనాలు (case studies) 151 టెస్టిమోనియల్స్ మరియు 4586 ఛాయచిత్రాలు (ఫోటోలు) ఉన్నాయి.

2018-19 సంవత్సరాంతంలో డిపార్ట్‌మెంట్ తమ అన్ని పథకాలను వివిధ స్వయం ప్రతిపత్తి సంస్థలైన ఎన్.సి.ఇ.ఆర్.టి. న్యూపా, సిబిఎస్ఇ, ఎన్‌సిటిఇ, కెవిఎస్, ఎన్‌విఎస్ మరియు నేషనల్ బాలభవన్‌ల కార్యకలాపాలకు ఈ రిపొజటరీని విస్తరించాలని నిర్ణయించింది.

## పర్యవేక్షణ

రాష్ట్రస్థాయి  పనితీరు దాని అభివృద్ధిని కీలక విద్యా సూచికల ఆధారంగా పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ) రాష్ట్రాల మరియు కేంద్రపాలిత ప్రాంతాల విద్యాశాఖలు సమగ్ర, వాస్తవ మదింపు నిర్వహించటానికి ఈ ఆన్‌లైన్ మానిటరింగ్ మాడ్యూల్ షగుణ్ (Shagun) తోడ్పడుతుంది / సహకరిస్తుంది. షగుణ్ ప్రధాన విధులు నిధుల వినియోగం ట్రాకింగ్ చేయడం విద్యా సూచికల పనితీరును మదింపు చేయడం ఆన్‌లైన్ ప్రణాళిక మరియు లక్ష్యాలను నిర్దేశించడం (Goal Setting).

## నిర్ణీత ఫలితాలు మరియు ఫలితాల పర్యవేక్షణ

ఒడి బయట ఉండి విద్యాశాఖ ద్వారా గుర్తింపబడిన పిల్లల కచ్చితమైన సంఖ్య, ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేటు పాఠశాలల్లో నమోదు పెరుగుదల లేదా తగ్గుదల అభ్యసన ఫలితాల మెరుగుదల కోసం పెట్టిన వ్యయం / ఖర్చు ఉపాధ్యాయుల జీత భత్యాల వంటి కీలకంగా గుర్తించిన అంశాలతో రాష్ట్ర కేంద్రపాలిత ప్రాంతాల పురోగతిని తెలిసే దత్తాంశాన్ని విశ్లేషించి, గ్రాఫిక్స్‌ను ఉత్పత్తి చేసేది ఈ పోర్టలే.

## షగుణోత్సవ్ (Shaguntsav)

ప్రధాన కార్యక్రమంలో భాగంగా 2019 ఆగష్టు, సెప్టెంబరు నెలలలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీ చేయాలన్న ప్రణాళిక రూపొందించారు. ఇది జనాభా లెక్కల ఆధారిత ఆడిట్ ఇది సెప్టెంబరు 2019 లో జరగాలని నిర్ణయించారు. 11.85 లక్షల ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో దాదాపు7 లక్షల ప్రాథమిక పాఠశాలలను కలుపుకొని  అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో జనాభా లెక్కల ఆధారిత ఆడిట్ సెప్టెంబరు 2019 లో జరపాలని నిర్ణయించారు పాఠశాల స్థాయిలో నాణ్యత మరియు మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్, షగూన్ ప్రాజెక్టు మానిటరింగ్ సిస్టమ్ మరియు ఫర్ ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండిక్స్ సాధనాల ద్వారా వివిధ పాఠశాల ఆధారిత అంశాల గురించి (para meters) దత్తాంశం సేకరించబడింది ఏదేమైనా ఇంకా ఇది క్షేత్ర సందర్శనల ద్వారా ధ్రువీకరించబడలేదు. ఆకాంక్షిత జిల్లాల (Aspirational Dists.) అధికారుల నుండి అందిన సమాచారం ప్రకారం చాల పాఠశాలలను సందర్శించలేదని లేదా సందర్శనల సంఖ్య (Frequency) చాల తక్కువగా ఉందని తేలింది. అందువల్ల ప్రతి పాఠశాలలో మౌలిక సౌకర్యాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల నిర్వహణ మరియు సంపూర్ణ సమాజ భాగస్వామ్యం నిర్ధారించడానికి పాఠశాల ఆధారిత గణనను (Audit) చేపట్టాల్సిన అవసరముందని భావించబడింది.

పాఠశాల గణన (School Audit) పారా మీటర్లు యూడైస్ + PGI మరియు షగూణ్ నిర్ణయించిన పర్యవేక్షణా సూచికల ఆధారంగా ఉండాలి. అభ్యసన ఫలితం మదింపు ఈ మూల్యాంకనంలో భాగం కాదు ఎందుకంటే ఇది తర్వాత దశలో జాతీయ సాధన సర్వే / పాఠశాల ఆధారిత మదింపుల ద్వారా

నిర్వహించబడుతుంది పాఠశాల నిర్దిష్ట అవసరాలను తీర్చేందుకుగాను సముచిత విద్యా నిర్ణయాలను తీసుకోవడానికి మరియు తగిన విధంగా జోక్యాలను / ఇంటర్వెన్షన్స్ చేపట్టడానికి పరిపుష్టి (ఫీడ్‌బ్యాక్) అందించడానికి ఇది దోహదపడుతుంది ఈ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను 2019 ఏప్రిల్ 25 న జారీ చేశారు.

**మంచి పని తీరును గుర్తించడం (Recognising good performance) ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు.**

ఉపాధ్యాయుల నుండి ఆన్‌లైన్‌లో స్వీయ/స్వయంగా www.mhrd.gov.in ద్వారా నామినేషన్లు ఆహ్వానిస్తారు దీనికి సంబంధించిన వెబ్‌పోర్టల్‌ను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ (ASCI) ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసింది. ఇందులోని సాఫ్ట్‌వేర్ ఎలాంటి అవాంతరాలు, ఫిర్యాదులు లేకుండా సజావుగా ఉంది. దేశవ్యాప్తంగా 6000 మంది ఉపాధ్యాయులు ఆన్లైన్లో దరఖాస్తులు పంపడం ఈ వేదిక విజయవంతమయిందనడానికి సాక్ష్యం.

- సాధారణ ఉపాధ్యాయులందరూ అర్హులే గతంలో కనీస సంవత్సరాల సేవ అవసరం లేదు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి సిఫార్సులు లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కలిగింది.
- అవార్డుల సంఖ్య 45 కు క్రమబద్ధీకరించారు తద్వారా అవార్డుల ప్రతిష్టను పెంచారు.
- తుది ఎంపికలో ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం లేదా (సంస్థకు, ఆర్గనైజేషన్‌కు) కోటా లేదు. ఇది అవార్డుల కోసం పోటీపడాలన్న వారికి మంచి ప్రోత్సాహం.

6. జాతీయ స్థాయిలో ఒక స్వతంత్ర జ్యూరీ తుది ఎంపిక చేస్తుంది / చేసింది అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు సంస్థలు పంపిన 152 మంది అభ్యర్థుల జాబితాను జ్యూరీ సమీక్ష చేసింది ప్రతి నామినీ జ్యూరీ ముందు ప్రదర్శన ఇచ్చారు. వీటి నుండి చివరకు 45 మంది పేర్లను ఉపాధ్యాయ అవార్డుల కొరకు సిఫారసు చేసింది.

గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి సెప్టెంబరు 4, 2018 న తన నివాసంలో అవార్డు గ్రహీతలతో సంభాషించి సత్కరించారు. అవార్డు పొందిన వారిలో తన పరస్పర చర్చ (interaction) గురించి కూడ ట్వీట్ చేశారు అరవింద్ జాజ్‌వేర్ వంటి అవార్డు గ్రహీతలు జార్ఖండ్ నుండి మరియు మహారాష్ట్ర నుండి విక్రమ్ అడ్సల్ డ్రాపౌట్లు తగ్గించడానికి మరియు నమోదును పెంచడానికి ఆనందకరమైన అభ్యసనాన్ని చేపట్టారు. గుజరాత్ నుండి రాకేశ్ పటేల్ రాజస్థాన్ నుండి ఇమ్రాన్ ఖాన్ వంటి ఉపాధ్యాయులు తమ పాఠశాలలను అభ్యసన నిలయాలు గా మార్చడానికి ఐసిటి మరియు పిల్లల స్నేహపూర్వక కృత్యాధార అభ్యసనానికి ఏర్పాటు చేశారు విద్యార్థులకు భౌతిక సౌకర్యాలు, బోధనా సౌకర్యాల మెరుగుదలకు కర్ణాటక నుండి యస్ శైల ఆర్.ఎన్.వంటి ఉపాధ్యాయులు సమాజ మద్ధతును సమీకరించారు. సిక్కిం నుండి కర్మచోము భూటియా పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచడానికి తీవ్రంగా ప్రయత్నించారు.




గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ యం. వెంకయ్యనాయుడు గారు సెప్టెంబరు 5, 2018న విజ్ఞానభవన్‌లో అవార్డులను ప్రధానం చేశారు. ప్రతి అవార్డు గ్రహీత సాధించిన విజయాల చిత్రాలను కూడ ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు.



స్వచ్ఛ విద్యాలయం విద్యార్థులు చేతులు పరిశుభ్రం చేసుకునే ఫోటో

## స్వచ్ఛ విద్యాలయాల పురస్కార్ పథకం - పాఠశాలలకు స్వచ్ఛతా పురస్కారం

పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం 2016-17 లో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ (SVP)ను జిల్లా, రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ ఇనీషియేటివ్ యొక్క తదుపరి దశగా అందిస్తున్నారు. ఈ అవార్డులు పాఠశాలల్లో పరిశుభ్రత వైపు వేస్తున్న గొప్ప ముందుడుగు అని చెప్పవచ్చు దీర్ఘకాలికంగా ఈ ప్రవర్తన మార్పు స్వచ్ఛతపరంగా సుస్థిరం కావాలని స్వచ్ఛతా పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. పాఠశాలల్లో శుద్ధ జలం, పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత పద్ధతులు గుర్తించడానికి ప్రేరేపించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. స్వచ్ఛ విద్యాలయ పురస్కారాల కోసం పాఠశాలలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లోను మరియు వెబ్‌సైట్ ద్వారాను మొబైల్ యాప్ ద్వారా అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

2017-18 విద్యాసంవత్సరంలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలను కూడ ఆహ్వానించారు.

**స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ 2017-18**

*SVP 2017-18, పాఠశాలల నుండి అధిక స్పందనను పొందింది స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ 2017-18 కోసం 6,15,152 పాఠశాలల ఆన్‌లైన్లో నమోదు చేసుకొన్నాయి. ఇది ఇంతకు ముందు సంవత్సరంలో పాల్గొన్న పాఠశాలల కంటే రెట్టింపు సంఖ్య. జాతీయ స్థాయి అవార్డుల పరిశీలన కోసం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత పాంత్రాల నుండి 727 పాఠశాలలను షార్ట్‌లిస్ట్ చేశారు. పునః ధృవీకరణ మరియు క్షణమైన వడపోత తర్వాత అగ్రస్థానంలో నిల్చిన 52 పాఠశాలలకు స్వచ్ఛతా పురస్కార్ 2017-18 జాతీయ అవార్డులు లభించాయి. మొదట నాలుగు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి తమిళనాడు, గుజరాత్ మరియు ఆంధ్రప్రదేశ్ 9 ఉత్తమ జిల్లాలుగా పాండిచ్చేరి, శ్రీకాకుళం, చండీఘర్, హిసార్, కరైకాల్, లాతూరు నెల్లూరు, దక్షిణ గోవా మరియు వడోదరలకు గుర్తింపు ధ్రువీకరణ ప్రతాలు 18-9-2018 లో జరిగిన ఉత్సవంలో అందజేశారు.*

## స్వచ్ఛతా పురస్కారాల ఎంపికకు మార్గదర్శకాలు

నీటి సౌకర్యం, టాయిలెట్ సౌకర్యం, సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఆపరేషన్స్ మరియు నిర్వహణ, ప్రవర్తన మార్పు మరియు సామర్థ్యం పెంపు అనే ఐదు విభాగాలలో వారు పొందిన స్కోర్‌ల ఆధారంగా (అవార్డుల) పురస్కారాల కోసం పాఠశాలల ఎంపిక జరుగుతుంది జాతీయ అవార్డుకు ఎంపికైన ఉత్తమ పాఠశాలలకు గుర్తింపు ధ్రువీకరణ పత్రంతోపాటు ఇచ్చే అదనపు రూ. 50,000/- స్కూల్ గ్రాంటుగా పాఠశాలల్లో పారిశుద్ధ్యం పరిశుభ్రత పరిస్థితులని కొనసాగించడానికి మరియు మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం పాల్గొన్న ఉత్తమ రాష్ట్రాలు మరియు అగ్ర స్థానంలో నిల్చిన జిల్లాలను కూడ గుర్తించారు.

## రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో మరియు ఉత్తమ బోధనా పద్ధతులు/విధానాలు

## నలికలి - కర్ణాటక

'నలికలి' అంటే బహుళ తరగతి గదులలో ఆనందకరమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదవడం, రాయడం, మరియు సృజనాత్మకతను పెంపొందించుకోవడం. 2009-10లో నలికలిని కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ కన్నడ మీడియం పాఠశాలల్లో ఒకటి మరియు రెండవ తరగతులలో అమలు చేశారు. అభ్యసన ప్రక్రియలలో విద్యార్థులు సామూహికంగా చురుకుగా పాల్గొంటారు ఇది ఉపాధ్యాయుని యొక్క భారాన్ని తగ్గిస్తుంది. తరగతి గది గరిష్ఠంగా ఉంటుంది. పరీక్షలు, ఒత్తిడి, ఆందోళన ఉండదు. పిల్లల సహజ కుతూహలం, గతిశీలత, అన్వేషణలను పదును పెట్టడానికి, మెరుగుపరచడానికి ఇందులో అవకాశం ఉంటుంది నలి-కలి పద్ధతిలో ఉపాధ్యాయునికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు విద్యార్థి స్నేహ

పూర్వకంగా, ఆనందంగా నేర్చుకోవడానికి సరైన వాతావరణాన్ని కల్పిస్తుంది. పరస్పర చర్చా (ఇంటరాక్టివ్) పద్ధతిలో వయస్సు వారీ సామర్థ్యాలకు అనుగుణంగా నిర్వహించే సమూహాలలో అభ్యసనం క్రమ పద్ధతిలో జరుగుతుంది. పిల్లలు ఒక సామర్థ్యానికి చెందిన అంశాలలో సాధికారతను సాధించిన తర్వాత మరొక సామర్థ్యం సమూహ అభ్యసనానికి వెళతారు. పాటలు, ఆటలు, సర్వేలు, కథలు చెప్పడం, బొమ్మల ద్వారా విద్యనేర్పడం మెరుగైన బోధనాభ్యసన సామాగ్రి ద్వారా తరగతి గదిలో బోధనాభ్యసనం జరుగుతుంది. ఈ బోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయులే తయారుచేస్తారు. విద్యార్థులు తోటి పిల్లల ద్వారా / సమవయస్కుల ద్వారా అనియత రీతిలో అభ్యసిస్తారు. కాబట్టి అభ్యసనం సుస్థిరమయ్యే అవకాశం దీర్ఘకాలం గుర్తుంచుకునే అవకాశం అధికంగా ఉంటుంది. కనీసస్థాయిలో నేర్చుకునే భావాన్ని కనీసస్థాయికి తగ్గించి కనీస అభ్యసన స్థాయిలలో సంపూర్ణ ప్రావీణ్యాన్ని పొందటానికి ఈ పద్ధతి ఉపయోగపడిందని పలు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.

## గణిత కళిక ఆందోళన (GKA) కర్ణాటక

కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థులలో సంఖ్య నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి గణిత బోధనను సులభతరం చేయడానికి గణితాభ్యసన ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది పిల్లల భవిష్యత్ అభ్యసనానికి గణితం ఒక కీలక ఆధారమని పలువురు విద్యావేత్తలు విస్తృతంగా విశ్వసిస్తున్నారు. గణిత భావనలను గుడ్డిగా అన్వయించడం కాకుండా కృత్యాధార, సృజనాత్మక ఉపగమం ద్వారా అవగాహన, సమవయస్కుల అభ్యసనం ద్వారా విద్యార్థులలో గణిత అభ్యసన అంతరాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఒక నమూనా ప్రోద్బలక / ప్రోత్సాహక కార్యక్రమం ఇది. రోజువారీ జీవితంలో గణిత సమస్యలను గురించిన ఆలోచనా స్పష్టతతో పాటు వాటిని పరిష్కరించే సామర్థ్యాలను ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు 'గణిత బోధనాభ్యసన సామాగ్రి' ని అందించడంతో పాటు అందులో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణను మద్ధతును అందిస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కర్ణాటక రాష్ట్ర విద్యా ప్రణాళిక (curriculum) లో పొందుపరచిన సామర్థ్యాల అభ్యసనాన్ని సులభతరం గావించేలా బోధనాభ్యసన సామాగ్రిని (TLM) రూపొందించారు. టాబ్లెట్ పై ఆండ్రాయిడ్ బేస్ట్ అప్లికేషన్ ఉపయోగించి అభ్యసన ఫలితాలను మదింపు చేయడానికి, పిల్లల అభ్యసన మదింపుకు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగింది. గణిత అభ్యసన ఫలితాలలో నాణ్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ఇది అనుబంధంగా ఉంది.

## కృత్యాధార అభ్యసనం (ABL) Activity based Learning Programme

తరగతిగది సంస్కరణల మీద దృష్టి సారించిన పలు రాష్ట్రాల విద్యాశాఖలు ఆనందలహరి అభ్యసన ఆధారితంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇది వ్యక్తిగత అభ్యాసాన్ని ఆసక్తికరంగా మరియు ఇంటరాక్టివ్ పద్ధతిలో నిర్వహిస్తుంది. చిత్తూరు జిల్లా మదనపల్లె దగ్గర రిషీవ్యాలీ గ్రామీణ విద్యా కేంద్రం అనే స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కార్యక్రమం ఆధారంగా ఆనందకరమైన అభ్యసన కార్యక్రమాలు మరియు విస్తృతంగా

ఉపాధ్యాయ శిక్షణలను రూపకల్పన చేశారు. తరగతి గదిలోని కృత్యాధార అభ్యసనంలో ఉపాధ్యాయుడు సౌకర్య కర్తగా మారారు. తరగతిలో ఉపన్యాసం ఇవ్వడం, లేక మొత్తం తరగతి గది అభ్యసనం ఏకరీతి నమూనాలో జరగదు. కృత్యాధార అభ్యసనం తరగతి గదులలో పిల్లలు వారి వయస్సుకు తగిన గ్రేడ్‌తో సంబంధం లేకుండా వారి అభ్యసన స్థాయిల ప్రకారం అభ్యసనంలో పాల్గొంటారు.

కృత్యాధార అభ్యసనం తరగతి గదిలో అనేక రకాల కార్డులు మరియు బోధనాభ్యసన సామాగ్రి అందుబాటులో ఉంటుంది. ఇవి వివిధ స్థాయిలలో పిల్లలలో నిర్మాణాత్మక అభ్యసన ప్రక్రియను ప్రోత్సహిస్తాయి. పిల్లలు చిన్న వయస్సులో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు. రోజువారీ కార్యాచరణ కార్డును ఎంచుకోవడం నుండి వారి స్వంత హాజరును గుర్తించడం వరకూ నిర్ణయం తీసుకుంటారు కృత్య నిర్వహణకు పిల్లలు స్వయంగా ట్యాబ్‌లు ఉపయోగిస్తారు.

### సపోన్ంకి ఉడాన్ (Sapnonki Udaan) ప్రోగాం

సంచార పాఠశాల ద్వారా బడి బయటి పిల్లలను చైతన్య పరిచే కార్యక్రమం. ఇది ఉత్తరాఖండ్ రాష్ట్రం బడి బయట ఉన్న పిల్లలను సంచార పాఠశాలల ద్వారా విద్యాహక్కు చట్టం 2009 పూర్వ సమీక్షలో భాగంగా విద్య / చదువు విలువలను ప్రజలలో అవగాహన కల్పించేందుకు, అలాగే ప్రేరణ కల్పించేందుకు బహుళార్థ సాధక వాహనాలను వినియోగిస్తూ సంచార పాఠశాల సౌకర్యం కల్పించారు. కార్యక్రమ లక్ష్యాల సాధనకు మరియు అవగాహన కల్పించుటకు గాను ఈ వాహనాలలో వివిధ రకాలైన అభ్యసన సామాగ్రి మల్టీమీడియా వ్యవస్థతో పాటు సుశిక్షితులలైన శిక్షకులు కూడ ఉంటారు. ఈ పథకం యొక్క ఆశయం ఏమిటంటే బడిబయట పిల్లలను గుర్తించి వారిని ప్రధాన స్రవంతిలోకి చేర్చటం దీనికి గాను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బడి బయట పిల్లలను గుర్తించి వారి వయసుకు తగిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఇరుగు పొరుగు పాఠశాలల్లో నమోదు చేయించాలి. ఒకేచోట స్థిరనివాస మేర్పరచుకొని పిల్లల విద్యావసరానికి పరిష్కారంగా వారిని పాఠశాల వైపు ఆకర్షించడానికి మరియు వారి తల్లిదండ్రులలో ప్రేరణ కల్పించేందుకు ఈ పథకం తోడ్పడుతుంది.

### బహుభాషా విద్య ఒడిశా (Multi Lingual Education in Odisha)

పిల్లల్లో జ్ఞానాత్మక, తార్కిక నైపుణ్యాలను స్థానిక, రాష్ట్ర, జాతీయ భాషలలోను మాతృభాషలలోను పట్టు పెంచడానికి మాతృభాషతో ప్రారంభించి, ద్వితీయ భాషగా ఒడిశా మరియు తృతీయ భాషగా ఆంగ్లభాషలలో సమానంగా సామర్థ్యాలను సాధించడానికి ఉద్దేశించిన బహుభాషా విద్యా పథకమిది (Mother tongue based multilingual education) ఒడిశా రాష్ట్రంలో ఒడియా మాధ్యమంలో విద్యాబోధన ఉంది. ఇది ఒడియా మాతృభాష కానటువంటి గిరిజన విద్యా పిల్లలకు ఒక సవాలు పాఠ్య పుస్తకాలలోని ఈ విషయం ఈ పిల్లలకు పరిచితం కానటువంటిది కాబట్టి వారు తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలపై సమగ్ర అవగాహనను పొందలేకపోతున్నారు. ఇది వారి జ్ఞాపకశక్తి, అభ్యసన ఫలితాల సాధన మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. మాతృభాషాధారిత బహుభాషా విద్యా పథకంలో, పాఠశాల విద్య మాతృభాషలో

మొదలై క్రమంగా అది అదనపు భాషలలోకి ప్రవేశిస్తుంది. ప్రారంభ తరగతులలో అభ్యాసకులకు (1,2 తరగతులకు) వారి వారి మాతృభాషలో విద్యను పొందడం వల్ల వారు విద్యలో బలమైన పునాదిని ఏర్పరచుకో గలుగుతారు పిల్లలు తమ జ్ఞానాన్ని అనుభవాలను మాతృభాషల / వాటి భాషల ఆధారితంగా తరగతి గదులలోకి తీసుకురావడం వల్ల పిల్లల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం పెరిగేందుకు ఈ కార్యక్రమం దోహద పడుతుంది. ఈ బహు భాషా కార్యక్రమాన్ని 17 గిరిజన ప్రభావిత జిల్లాలలోని వివిధ పాఠశాలల్లో 21 గిరిజన భాషలలో నిర్వహిస్తున్నారు (మన రాష్ట్రంలోను పాడేరు గిరిజన ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు).

## కృత్యాధారిత అభ్యసన నమూనా – ప్రజ్ఞా – గుజరాత్
**(Activity Learning Model Pragna, Gujarath)**

గుజరాత్ రాష్ట్రంలోని భావ్‌నగర్‌లోని దక్షిణామూర్తి పాఠశాలలో దివంగత గిజబాయి చేసిన కృషి వల్ల కృత్యాధారిత ఆనందకరమైన అభ్యసనంగా ఈ "ప్రజ్ఞా" కార్యక్రమం అమలు చేస్తున్నారు. ప్రాథమిక తరగతుల పాఠ్యపుస్తకాలు కూడ ఈ బోధనాశాస్త్రం ఆధారంగా అభివృద్ధి చేశారు. ఇదిలా ఉండగా ("గుణోత్సవ్ – 1,2009) లో 5వ తరగతి పూర్తి చేసినప్పటికీ చాల మంది పిల్లలలో పఠనం, లేఖనం, సంఖ్యాశాస్త్ర నైపుణ్యాలు లేవని గుర్తించారు ఈ సమస్యను విశ్లేషించిన విద్యావేత్తలు, విద్యా పాలకులు 'అభ్యసనానికి హామీ' ఇచ్చే (Learning guarantee) ఇచ్చే 'బోధనా శాస్త్రం' ఒకటి అవసరమని గుర్తించారు. దీనికోసం రాష్ట్ర స్థాయి బోధనా శాస్త్ర కార్యశాలను ఒకదానిని నిర్వహించారు. దీనిలో వివిధ రకాల బోధనా శాస్త్ర నమూనాలను (పెడగాజీ మోడెల్స్) ను గూర్చి కూలంకషంగా చర్చించిన తర్వాత మరింత బలోపేతమైన "ఎబిసి పద్ధతి" (Activity based) కృత్యాధార పద్ధతి మంచిదని నిర్ణయించారు.

దీని ప్రకారం 'రిషి వ్యాలీ నమూనా' నుండి ప్రేరణ పొంది MGML పద్ధతిలో / మల్టీగ్రేడ్ మల్టీలెవెల్ పద్ధతిలో ప్రేరణ పొంది రాష్ట్రంలో మార్పులు చేసి "ABL Pragna" (ప్రవృత్తి ద్వారా జ్ఞాన్) పద్ధతిలో అమలు చేయడానికి ప్రణాళికలు గుజరాత్ విద్యాశాఖ రచించింది. రాష్ట్రస్థాయి 'కోర్' టీం ఏర్పాటు చేశారు ఇతర రాష్ట్రాలలో MGML బహుళ తరగతి, బహుళస్థాయిల పద్ధతులను పాఠశాల సందర్శన, అధ్యయనం కోసం ఏర్పాటుచేసిన కోర్ బృందం వారు సందర్శించారు. అదే కోర్ బృందం ABL ప్రజ్ఞా పద్ధతి అమలుకు నూతన విషయ సామాగ్రిని యూనిసెఫ్ సహకారంతో అభివృద్ధి చేశారు అభ్యసన చట్రంలో (Learning Frame work) (ప్రవేశిక, అభ్యాసం, మూల్యాంకనం) ప్రతిభావనను ABL ప్రజ్ఞా పద్ధతిలో నిర్ధారించారు.

## ప్రజ్ఞా పద్ధతి వివరాలు

- విషయాన్ని చిన్న చిన్న కృత్యాలుగా విభజించారు ప్రతి కృత్యంలో నిర్దిష్టమైన కార్డు ఉంటుంది.
- పిల్లలు / విద్యార్థులు ఒక దాని తర్వాత ఒక కృత్యాన్ని పూర్తి చేయటానికి విషయాన్ని సోపాన క్రమంలో అమర్చారు.

- పిల్లలను నాలుగు రకాల సమూహాలుగా విభజిస్తారు. పిల్లలు వారి వారి పురోగతిని / అభివృద్ధిని బట్టి ఒక సమూహం నుండి మరో సమూహంలోకి వారే మారుతారు.
- 3 రకాల ప్రతిచర్యలు (ఉపాధ్యాయుడు విద్యార్థి, విద్యార్థి-విద్యార్థి, సామాగ్రి-విద్యార్థి) విధిగా జరిగేటట్లు చూస్తారు.
- ప్రతి విద్యార్థి అన్ని భావనలకు ప్రాథమిక అభ్యసన వలయాన్ని (Learning cycle) పూర్తి చేస్తాడు.
- "ప్రజ్ఞా" లో ప్రతి విద్యార్థి అభ్యసన సోపానంలో ఆద్యంతం మదింపు చేస్తారు. అంటే నిరంతర మూల్యాంకనం అనేది దీనిలో అంతర్భాగం అని చెప్పవచ్చును.

**ప్రజ్ఞా కార్యక్రమం ప్రభావం (Impact of Pragna programme)**

మూడు భారీ అధ్యయనాల ద్వారా ప్రజ్ఞా పాఠశాలలలోని విద్యాసాధన, ప్రజ్ఞా పాఠశాలలలో చదవని విద్యార్థుల సాధన కంటె మెరుగ్గా ఉందని గమనించారు. ఈ మూడింటిలో మొదటి అధ్యయనాన్ని ప్రథమ్ సంస్థ నిర్వహించింది. రెండవ అధ్యయనం యునిసెఫ్. మూడవది గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించింది ఈ అధ్యయనాలు మరియు పరిశీలనల వల్ల కలిగిన మరో గొప్ప లాభమేమిటంటే ప్రజ్ఞా తరగతి గదులనేవి సమ్మిళిత తరగతి గదులు ఎందుకంటే విద్యార్థులు వారి వారి అభ్యసన పురోభివృద్ధిననుసరించి వివిధ సమూహాలకు మారడం ద్వారా ప్రతి విద్యార్థి ఇతర విద్యార్థులందరితో కలిసి పనిచేసే అవకాశాన్ని పొందుతారు.

అభ్యసన సాధన మెరుగుపడే ఈ బృహత్ ప్రయోజనంతో పాటు పరిశీలనల ద్వారా తేలిన మరికొన్ని ప్రయోజనాలు.

- ప్రయివేటు పాఠశాలలు ఈ అభ్యసన ఉపగమాలతో ప్రేరణ పొంది తమతమ పాఠశాలల్లో అమలు చేస్తున్నాయి.
- పరస్పర ప్రతిచర్య, వినూత్న బోధన వల్ల వినడం, మాట్లాడడం, సృజనాత్మక కృత్యాలకు / ఆలోచనలకు విరివిగా అభ్యాసాన్ని కల్గించుట వల్ల పిల్లలు భాషను వినియోగించుటలో/ పొందడంలో ధారాళత మరియు ఆత్మవిశ్వాసాన్ని పొందుతున్నారు.
- ఇది అనుభవాత్మక అభ్యసనం (experienital learning) భారంలేని / ఒత్తిడి లేని విధానాల ద్వారా పిల్లలు నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.
- పిల్లలు వివిధ ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తయారు చేస్తారు.
- పిల్లలు ఏదో ఒకటి సృష్టించి ప్రదర్శించుటకు అనేక అవకాశాలు ఉంటాయి.

ఈ పథకం 2010 లో 256 పాఠశాలల్లో ప్రారంభమైంది 2017-18 సంవత్సరాల వరకు ఇది 22000 పాఠశాలలకు క్రమంగా విస్తరించింది. తర్వాత కొన్ని మార్పులతో ఈ "ప్రజ్ఞ" పథకాన్ని 2018-19లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు విస్తరించారు.

## మధ్యాహ్న భోజనం : ఒక నూతన దృక్పథం Midday Meal (A New Perspective)

విద్యార్థుల నమోదు, హాజరు మరియు నిలుపుదలను పెంచటంతో పాటు పిల్లల పౌష్టికతా స్థాయిని (న్యూట్రిషనల్ లెవెల్) పెంచడానికి కేంద్రం సహాయం అందించే పథకం నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ న్యూట్రిషినల్ సపోర్ట్ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ (NP-NPSE) ఆగష్టు, 15 1995 లో ప్రవేశ పెట్టబడింది తర్వాత 2008-09 లో ఈ పథకం ఉన్నత ప్రాథమిక తరగతులకు విస్తరించబడి నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ మిడ్ డే మీల్ ఇన్ స్కూల్‌గా మార్చబడింది ఇది మధ్యాహ్న భోజన పథకంగా ప్రాచుర్యం పొందింది.

ఈ మధ్యాహ్న భోజన పథకం MDM ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడిచే పాఠశాలలన్నింటిలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకూ చదివే విద్యార్థులతో పాటు, సమగ్ర శిక్షా పథకం మద్ధతుతో నడిచే ప్రత్యేక శిక్షణా కేంద్రాలు అనగా (STC) మదరసాలు, మక్తబ్‌లో వారందరికీ వర్తింపచేశారు ఈ పథకం లక్ష్యాలలో పిల్లల పౌష్టికత స్థాయిని పెంచడం ఒకటి భారత దేశంలో అత్యధిక పిల్లల ఆకలి సమస్యను తీర్చడానికి ప్రాథమిక పాఠశాలల పిల్లలకు 450 కేలరీలు, ప్రాథమికోన్నత పాఠశాలల పిల్లలకు 700 కేలరీల చొప్పున ప్రతి పిల్లవాడు పొందాలని MDM మార్గదర్శకాలలో సూచించారు

2018-19 సం॥లో 11.34 లక్షల పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకూ చదువుతున్న 9.17 కోట్ల మంది పిల్లలకు ఈ పథకం వర్తింపజేశారు.

## పాఠశాలల్లో పౌష్టిక ఉద్యానవనం ఏర్పాటు (School Nutritional Gardens)

పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం తయారీకి ఉపయోగపడే గుల్మములు (Herbs) ఫలములు, కూరగాయలు పెరిగే ప్రదేశమే పాఠశాల పౌష్టిక ఉద్యానవనం. పాఠశాల పౌష్టిక ఉద్యానవనాన్ని అందించడంలో లక్ష్యాలు విద్యార్థులలో సూక్ష్మపౌష్టిక విలువల లోపాలను అధిగమించుటతో పాటు ప్రకృతిలోను, ఉద్యానవన నిర్వహణలోను ప్రత్యక్ష అనుభవాలను విద్యార్థులకు కల్పించడం మరియు ప్రకృతిలో ఉద్యానవన నిర్వహణలో ప్రత్యక్ష అనుభవాలను అందించడం పాఠశాల పౌష్టిక ఉద్యానవనం ఏర్పాటుకు పెద్ద భూభాగం అవసరం లేదు. దీనికొరకు భవనాల పై కప్పులను కూడ వినియోగించవచ్చు. అక్కడ పండ్లు, కూరగాయలను తొట్లలో నాటి పెంచవచ్చు భూమి లభ్యం కాని సందర్భంలో చిన్న చిన్న కంటైనర్లు, క్యాన్లు, జార్లు, వ్యర్థంగా పడేసిన మట్టికుండలు, చెక్క పెట్టెలు, పింగాణీ సింకులు, ఆహారపు డబ్బాలు, పిండి సంచులు మొదలగు వాటిలో కూడ మొక్కలను పెంచవచ్చు, న్యూట్రిషనల్ స్కూల్ గార్డెన్‌లో పెంచిన మొత్తం కూరగాయలు ఫలాలతో పాటు వృక్షభాగాలు (అరటి, సొరకాయ, గుమ్మడికాయ ఆకులు కరివేపాకు, మెంతి, పాలకూర) పుష్పాలు (గుమ్మడి, మునగ) కూరగాయలు సొరకాయ, గుమ్మడికాయ, బీరకాయను MDM లో వినియోగించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ / ఉద్యానవన విభాగం, ఆహార పోషక సంస్థ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయాలలో అనుసంధానమై School Nutritional Gardens లను ఏర్పాటు చేయాలి.

'ఫ్లెక్సిఫండ్ కాంపొనెంట్ ఫర్ ఇన్నోవేటివ్ ఇంటర్వెన్షిన్స్' అనే దాని కింద MDM పథకానికి ప్రతి

పాఠశాల పౌష్టిక ఉద్యానవనానికి రూ. 5000 /- వినియోగించవచ్చు. ఈ మొత్తాన్ని విత్తనాలు / మొక్కలను వ్యవసాయ ఉద్యావన విభాగం నుండి పొందవచ్చు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి పాఠశాల ఆవరణ స్థలాన్ని చదును చేయడం మొ॥ వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన "మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం" తో అనుసంధానం కావాలి. ఈ పథకం కింద అర్హమైన పనులకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా 2018-19 ఆర్థిక సంవత్సరానికై వెలువరించిన మాస్టర్ సర్క్యులర్ ప్రకారం నిధులను వినియోగించాలి.

## తిథి భోజన్

పాఠశాలల్లో చదివే పిల్లలకు అదనపు పౌష్టికతను అందించుట కోసం తిథిభోజన్ అనే కార్యక్రమాన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్నాయి. ఈ కార్యక్రమం కింద పండుగలు, వార్షికోత్సవాలు, జన్మదినాలు వివాహాలు జాతీయ పండుగల వంటి ప్రత్యేక సందర్భాలలో సమాజ సభ్యులు సంపూర్ణ భోజనాన్ని లేదా అదనపు ఆహార పదార్థాలను అందిస్తారు. మధ్యాహ్న భోజనానికి ఇది ప్రత్యామ్నాయంగానో, బదులుగానో కాకుండా ఇది పూరకంగానో, ప్రోత్సహకంగానో ఉంటుందని నొక్కి చెప్పారు. తిథి భోజన్ గురించి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను ఇది వరకే జారీ చేసింది. ఈ తిథిభోజన పథక భావనను రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు అస్సాం (సంప్రీతి భోజన్) ఆంధ్రప్రదేశ్ (విందు భోజనం) దాద్రా మరియు నాగర్ హవేలి (తిథి భోజన్) డామన్ మరియు డయ్యు (తిథిభోజన్) గుజరాత్ (తిథి భోజన్) హర్యానా భేటీకా జన్మదిన్, కర్ణాటక (షాలెగాగి నావు నీవు) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర స్నేహభోజన్, చండీఘర్ (తిథి భోజన్) పుదుచ్చేరి (అన్నదానమ్) పంజాబ్ (ప్రతిభోజన్) రాజస్థాన్ (ఉత్సవ భోజ్) తమిళనాడు (సత్ విరుంధు) మరియు ఉత్తరాఖండ్ (విశేష్ భోజన్‌లుగా) అమలు చేస్తున్నాయి.

## ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో అనుసంధానం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మధ్యాహ్న భోజన పథకంలోని ఆరోగ్యం, పౌష్టితల కోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖలో అనుసంధానమవ్వాలి.

1. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ RBSK కింద ఎలిమెంటరీ తరగతుల (2 నుండి 8) కు చెందిన విద్యార్థులకు 6-14 సంవత్సరాల వయస్సు గల్గిన పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. ఇవి తప్పని సరిగా జరపాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు.

2. ఆరోగ్య మరియు కుటుంబ మంత్రిత్వశాఖతో అనుసంధానమై సూక్ష్మ పోషకాలు పిల్లలకు అందిస్తారు వీక్లీ ఐరన్ అండ్ ఫోలిక్ ఆసిడ్ సప్లిమెంటేషన్ ప్రోగ్రాం (WISF) కింద ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడ పిల్లలకు ఇస్తారు.

3. నేషనల్ డీ వార్మింగ్ డే కింద పిల్లలకు డీ (నులిపురుగుల నివారణ కార్యక్రమం) వార్మింగ్ మాత్రలు అల్బెండజోల్ - 400 సంవత్సరానికి రెండు సార్లు ఇస్తారు.

## వంటల పోటీ

2019–20 సంవత్సరంలో మధ్యాహ్నభోజన పథకంలో వంటల పోటీ ఒక ప్రధాన అంశం ఈ వంటల పోటీ నిర్వహణ ప్రధాన లక్ష్యాలు మొత్తం కూరగాయలు (కాండములు, ఆకులు, పై పొట్టులు) ఉపయోగించి తయారుచేసిన ఉత్తమ వంటకాలకు ప్రోత్సాహానివ్వడం వంట మనుషులను సహాయకులను ప్రేరేపించడం సంప్రదాయక ఆహారపు అలవాట్ల కనుగుణంగా, స్థానికంగా లభ్యమయ్యే ఆహార వస్తువులను ఉపయోగించి మధ్యాహ్న భోజన తయారీని బలోపేతం చేయడం. మధ్యాహ్న భోజనం తయారీలో సమాజ భాగస్వామ్యాన్ని వృద్ధి చేయడం, మధ్యాహ్న భోజన పథక లబ్ధిదారులుగా, ప్రాథమిక తరగతుల నుండి ఒకరు ప్రాథమికోన్నత తరగతుల నుండి మరొకరిని న్యాయ నిర్ణేతలుగా నియమిస్తారు. వీరికి తోడుగా పౌష్టికతా నిపుణులను కూడ ఈ వంటల పోటీలో చేర్చుకోవచ్చు. విజేతలకు సముచిత బహుమానాలనిచ్చి తగిన రీతిలో సత్కరించాలి.

## సమగ్ర శిక్షా అమలు, మధ్యాహ్న విభజన పథకం మరియు కొన్ని ఉత్తమ విధానాలు

విద్యా ప్రమాణాల అభివృద్ధి, విద్యాలబ్ధి కొరకు సమగ్ర శిక్షా, MDM మరియు కొన్ని ఉత్తమ విధానాలలోని సౌకర్యాలను గరిష్ఠంగా వినియోగించుకోవడానికి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కలిసి తమ పాఠశాల ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ సౌకర్యాలను వారు, వారి పాఠశాల కార్యక్రమాలలో జోడించుటకు పాఠశాల కార్యక్రమాలను పునఃసమీక్షించుకోవాలి. వారు ఇంకనూ వాటిలో కొన్నింటిని తరగతి గది ప్రక్రియలలో సమైక్య పరచుటకు లేదా ఇవి ఏ విధంగా తరగతి గది ప్రక్రియను బలోపేతం చేయడానికి దోహదపడుతుందో తదనుగుణంగా ఎకోక్లబ్, యూత్ క్లబ్, గ్రంధాలయం మొదలగు వాటితో కూడిన ప్రణాళికలు రూపొందించుకోవాలి.

**కృత్యం :** ప్రతి సమూహంలో ఆరుగురు పాల్గొనేలా చిన్న చిన్న సమూహాలను ఏర్పరచి ఈ కార్యక్రమాల అమలులో ఎదురయ్యే ముఖ్య సవాళ్ళను అధిగమించుటకు తగిన పరిష్కారాలను గురించి చర్చించిన పిదప వాటిని ప్రదర్శించమని కోరాలి.